30 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 93 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## వరదల వల్ల ముంపు ప్రాంతాల రైతులు, ప్రజలకు జరిగిన నష్టంను ప్రభుత్వం భరించాలి

- స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చించిన బిజెపి ఎల్ పి

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:
బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

- చంద్రయాన్ మిషన్ కోసం కలిసి పరిశోధనలు
- ప్రధాని పర్యటన సందర్భంగా రెండు దేశాల అంగీకారం



న్యూఢిల్లీ, ఆగస్ట్29 ( వెలుతురు):
అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

- కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ, • ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్

హైదరాబాద్, ఆగస్ట్29(వెలుతురు):
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల





## బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన శాసన సభాపక్ష సమావేశంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, ఎమ్మెల్యే లు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, పైడి రాకేష్ రెడ్డి, దన్ పాల్ సూర్యనారాయణ, కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఎమ్మెల్సీ లు ఏవియన్ రెడ్డి, మల్క కొమురయ్య, అంజిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేటి నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

## జిఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

- రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టంగా ఉంటుంది
- జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- తెలంగాణ డిప్యూటీ సింఎం భట్టి విక్రమార్క డిమాండ్



# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

### అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్

### విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):
పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ

## కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

- అనుమతి కోరుతూ స్పీకర్‌కు బిఆర్ఎస్ వినతిపత్రం




## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

- రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి
- జిఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్29( వెలుతురు):
కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

- నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్




న్యూఢిల్లీ,ఆగస్ట్29( వెలుతురు):
జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శు

### లంబాడీ, సుగాలీ, బంజారాలు

## ఎస్టీలు కాదు

- వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన సుప్రీం...కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

న్యూఢిల్లీ,ఆగస్ట్29( వెలుతురు):
లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను



## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):
రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్

# ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

- విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి
- ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో చంద్రబాబు

విశాఖపట్నం,ఆగస్ట్29( వెలుతురు):
ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు- కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే -టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు. విశాఖలో ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ అని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. ఈ రంగంలో ఏపీ 50 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉందన్నారు. వ్యవసాయం






### మన భవిష్యత్, ఆస్తి, సంపద

# విద్యార్థులే !

- సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు
- భవిష్యత్ లో ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది
- ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది
- స్కూల్ ఎడ్యుకేషన్ అడ్వైజరీ కౌన్సిల్ కు మోహన్ రెడ్డి గారు చైర్మన్ గా ఉండాలని కోరుతున్నా
- విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ను వర్చువల్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్
- అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి



## 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

- కమ్యూనిస్ట్ భావజాలం ప్రభావంతో ముందుకు
- 2019 ఎన్నికల్లో ఓటమి వల్ల గుణపాఠం
- విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమంలో పవన్

విశాఖపట్టణం,ఆగస్ట్29( వెలుతురు):
తాను 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను అని, అప్పుడే కమ్యూనిజం చదివాను అని ఏపీ డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను అని, ఆ భగవంతుడు కష్టాలు ఎలా ఉంటాయో తనకు చూపించాడన్నారు. ఏ పని ఎందుకు చేస్తానో తన కారణాలు తనకు

(మొదటి పేజీ తరువాయి..)

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్-5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలాఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడించారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

**న్యూఢిల్లీ,ఆగస్ట్29( వెలుతురు):**
రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ.1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి. సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయంప్రతిపత్తికూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జిఎస్‌టి ఆదాయంలో 15-20శాతం నష్టపోతున్నట్లు- అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయనష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు. జిఎస్‌టి అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11శాతానికి తగ్గింది. జిఎస్‌టి రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు- 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేటు నిర్మాణ సవరణకు తాము అంగీకరి స్తున్నామని, అయితే రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్యమంత్రి రాజేష్ ధర్మాని పేర్కొన్నారు. రేటు- నిర్మాణ సవరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా, లాభాలను గుర్తించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పంజాబ్ ఆర్థికమంత్రి హర్పాల్ సింగ్ చీమ డిమాండ్ చేశారు.

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

క్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ- జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలిజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ-తో కొలిజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు- జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు- దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.

## ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

నుంచి 35 శాతం జీఎస్డీపీ వచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమే అని వివరించారు. హార్టికల్చర్, లైవ్ స్టాక్, ఆక్వాకల్చర్ రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే ఉన్నాయి. రాష్ట్రంలో 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వాకల్చర్ కొనసాగుతోంది. రైస-బౌల్ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి గాంచింది. ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో ఉన్నాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ఇప్పటికే 85 శాతం రిజర్వాయర్లు నిండాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజీల సామర్థం 17 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు చొప్పున 20 పోర్టులు నిర్మిస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ- పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు.

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చున్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు-బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు- విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్, ఆస్తి, సంపద విద్యార్థులే !



**విశాఖపట్నం వెలుతురు ఆగస్టు 29:**
విద్యార్థులే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద అని.. భవిష్యత్ లో వచ్చే ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ ను సద్వినియోగం చేసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో ప్రముఖ ఐటీ సంస్థ సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో రూ.8 కోట్లు వెచ్చించి విశాఖ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రోబో సాయంతో వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మిమ్మల్నందరినీ చూస్తుంటే నా స్కూల్ డేస్ గుర్తుకువస్తున్నాయి. నేను కూడా మీలా రౌడీని. మీలో ఎవరెవరు ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్, టీచర్, రాజకీయ నేతలు కావాలనుకుంటున్నారో చేతులు పైకి ఎత్తాలి. ఎంతమంది అంత్రపెన్యూర్స్ కావాలనుకుంటున్నారు? అంత్రపెన్యూర్ అంటే ఉద్యోగాలు కల్పించే వ్యక్తి. ఈ రోజు మనం ఇక్కడ సమావేశం అయ్యామంటే దానికి కారణం బీవీ మోహన్ రెడ్డి గారు. గురువు గారు నన్ను చిన్నప్పటి నుంచి చూశారు. నా అల్లరి పనులన్నీ చూశారు. 1991లో సైయెంట్ అనే కంపెనీకి ఆనాడు ఇన్ఫోటెక్ అని పేరుండేది. బీవీ మోహన్ రెడ్డి గారిని అందరూ ఇన్ఫోటెక్ మోహన్ రెడ్డి గారు అని పిలిచేవారు. 1991లో ఇప్పుడున్న సైయెంట్ కంపెనీని స్థాపించి ఈ రోజు 16వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న వ్యక్తి మోహన్ రెడ్డి గారు. కేవలం మన దేశంలోనే కాకుండా 22 దేశాల్లో సైయెంట్ కంపెనీని నడిపిస్తున్నారు. ఆయన కంపెనీ సీఎస్ఆర్ నిధుల నుంచి సుమారు రూ.8కోట్లు వెచ్చించి 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ను ఏర్పాటుచేసిన వ్యక్తి మోహన్ రెడ్డి

### విద్యార్థులే మన భవిష్యత్.. భవిష్యత్ లో ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది

ఏఐ వల్ల మనకేంటి ఉపయోగం అని అందరూ అనుకోవచ్చు. ఇక్కడున్న విద్యార్థులే మన భవిష్యత్. గతంలో పారిశ్రామిక విప్లవం వల్ల అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఐటీ వల్ల దేశం, ప్రపంచంలో తెలుగువారికి మెరుగైన అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది. ఈ ఏఐ వల్ల మన రెగ్యులర్ పనులును టెక్నాలజీ సాయంతో చేయవచ్చు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన కరిక్యులమ్ లో మార్పులు రావాలి. మన ల్యాబ్స్ లో మార్పులు రావాలని ప్రభుత్వం బలంగా నమ్మతోంది. అందుకే పాఠ్యపుస్తకాల దగ్గర నుంచి పరీక్ష విధానం వరకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఇండస్ట్రీ రెవల్యూషన్ లో ప్రింటింగ్ ప్రెస్ కీలకపాత్ర పోషించింది. ఎలక్ట్రిసిటీ, ఆటోమోటివ్, విమానాలు, వ్యాక్సిన్లు రావడం వంటి అనేక పరిణామాల వల్ల మనం ముందుకు వెళ్లే పరిస్థితి. అలాంటి టెక్నాలజీ ఏఐ ఈ రోజు మనకు చూపిస్తుంది.

### ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది

ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. ఏఐ టెక్నాలజీ వినియోగించి ఎలాంటి మార్పు తీసుకురావచ్చో మనం ఒక్కసారి ఆలోచించాలి. చంద్రంపాలెం స్కూల్ లో విద్యార్థులు ఏఐ వినియోగించి నీటిని మొక్కలకు ఏవిధంగా అందిచవచ్చో చూపించారు. సాంకేతిక పరిజ్ఞానం ఏవిధంగా మన జీవితాల్లో మార్పు తీసుకువస్తుందో వారు నాకు చెప్పడం జరిగింది. జీవితంలో అందరూ ఒక లక్ష్యం పెట్టుకోవాలి. అందుకోసం అహర్నిశలు కష్టపడాలి. కేంద్రంలో ప్రధాని మోదీ గారు, రాష్ట్రంలో చంద్రబాబు గారు అహర్నిశలు కష్టపడుతున్నారు కాబట్టే మనం ముందుకు వెళ్తున్నాం. దేశం సరైన దారిలో నడుస్తోంది. లక్ష్యాన్ని సాధించకపోతే బాధపడకూడదు. ఓటమి మనలో కసి పెంచాలి. అనుకున్నది సాధించేవరకు విడిచిపెట్టకూడదు.

### కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం

2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చవిచూశాను. ఓడిపోయిన రోజు నాలా బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి నాలో కసి పెరిగింది. ఐదేళ్లు అక్కడే కష్టపడి 91వేల మెజార్టీతో ఆ సీటును నేను గెలుచుకున్నా. మనలో కసి చాలా అవసరం. విద్యాశాఖ వద్దని కూడా నాకు చాలామంది చెప్పారు. కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం. విద్యాశాఖ తీసుకుని మార్పు తీసుకువస్తానని చెప్పా. నేను మంత్రి అయినప్పుడు విద్యాశాఖలో సరైన సమాచారం కూడా లేదు. ఎన్ని స్కూల్స్ ఉన్నాయో, ఏ టీచర్ ఏ స్కూల్ లో పాఠాలు చెబుతున్నారో, ఎంతమంది పిల్లలు ఏ స్కూల్ లో చదువుతున్నారు, ఎవరు చదువుతున్నారో కూడా తెలియదు. అక్కడి నుంచి మనం ప్రయాణం ప్రారంభించి ప్రభుత్వ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం.

### ఉపాధ్యాయుల సహకారం వల్లే విద్యలో సంస్కరణలు తీసుకురాగలిగాం

ఉపాధ్యాయుల సహకారం వల్లే సంస్కరణలు తీసుకురాగలిగాం. ఇకపై కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనే మనం శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. మన పిల్లలే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద. నాన్ టీచింగ్ యాక్టివిటీస్ ను తగ్గించాలని ఇప్పటికే ఆదేశించాను. అసర్ నివేదిక గమనిస్తే.. దక్షిణ భారతదేశంలోనే లెర్నింగ్ అవుట్ కమ్స్ యావరేజ్ లో ఏపీ దిగువన ఉంది. మనం మార్పులు తీసుకురావాల్సిన అవసరం చాలా ఉంది. అందుకే ఉపాధ్యాయులపైన పవిత్రబాధ్యత ఉంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎస్సీ నిర్వహించాం. సెప్టెంబర్ నాటికి వారందరూ విధుల్లోకి వస్తారు. మెగా పీటీఎం కూడా నిర్వహించాం. డిసెంబర్ లో రెండో పీటీఎం కూడా నిర్వహిస్తాం. పిల్లలకు ఇచ్చే పుస్తకాల్లో ఎక్కడా రాజకీయ నేతలు ఫోటోలు లేవు. పాఠశాల అనేది పవిత్రమైన ప్రాంగణం. పాఠశాలలు రాజకీయాలకు దూరంగా ఉండాలనేది మా లక్ష్యం.

### మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం

విద్యా వ్యవస్థలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రండి.. కలవండి.. మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం. మెరుగైన విద్యావ్యవస్థను రూపొందించుకుందాం. పిల్లలందరూ బాగా చదవాలి. ప్రపంచమే మీది. వేరే స్టోరీలు అవసరం లేదు. మోహన్ రెడ్డి గారే అనేక మందికి స్ఫూర్తి. అనుకున్నది సాధించే సత్తా మనందరిలో ఉంది. భవిష్యత్ లో సైంటిస్ట్ గా, ఒక డాక్టర్, ఐఏఎస్ అధికారిగా, ఐపీఎస్, కొంతమందైనా రాజకీయ నాయకులుగా ఎదగాలని కోరుకుంటున్నా. మిగతావారు మోహన్ రెడ్డి గారిలా అంత్రపెన్యూర్స్ లా మారి దేశానికి మెరుగైన సేవ చేయాలి. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లో రావాలని కోరుకుంటున్నా. సమాజంలో ఏ మార్పు అయితే మీరు ఆశిస్తున్నారో ఆ మార్పు సాధించేందుకు అహర్నిశలు కష్టపడేందుకు రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నాను.

### పాఠశాల విద్య బలోపేతం కోసం అడ్వైజరీ కౌన్సిల్ కు మోహన్ రెడ్డి గారు ఛైర్మన్ గా ఉండాలని కోరుతున్నా

తల్లిదండ్రులు గర్వపడే విధంగా విద్యార్థులు రాణించాలి. ఉపాధ్యాయులను మర్చిపోవద్దు. వారు క్రమశిక్షణ నేర్పించడం వల్లే నేను విద్యాశాఖ మంత్రిగా మీ ముందు ఉన్నా. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఏవిధంగా బలోపేతం చేయాలి, లెర్నింగ్ అవుట్ కమ్స్ ను ఎలా తీసుకురావాలనేది గురువు గారు మోహన్ రెడ్డి గారితో నేను చర్చించాను. మీరు అనుమతిస్తే





పాఠశాల విద్య బలోపేతం కోసం అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటుచేస్తే మోహన్ రెడ్డి గారు ఛైర్మన్ గా ఉండాలని కోరుతున్నా. ఉమ్మడి రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ లో అనేక పాఠశాలలను సైయెంట్ కంపెనీ ద్వారా దత్తత తీసుకుని మెరుగైన ఫలితాలు రాబట్టారు. 60శాతం టాపర్లు ఆ పాఠశాలల నుంచి వస్తున్నారు. మీ నాయకత్వంలో పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మనం ఈ రోజు ప్రశాంతంగా ఉంటున్నామంటే దానికి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికులే కారణం. మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందారు. దేశం మొత్తం మురళీ నాయక్ వెంట ఉంది. సైనికులు ఎక్కడ కనిపించినా వారికి సెల్యూట్ చేయాలి. జై హింద్..వందే మాతరం అంటూ నినదించారు. అనంతరం విద్యార్థుల మధ్య సెల్ఫీలు దిగారు.

### రాబోయే రోజుల్లో ఏఐ వినియోగం పెరుగుతుంది

అంతకుముందు సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ లో ఏఐ వినియోగం పెరుగుతుంది. విద్యార్థులకు ఇప్పటి నుంచే నేర్పిస్తే భవిష్యత్ లో బాగా రాణిస్తారు. అందుకే ఏఐ ల్యాబ్స్ ను పాఠశాలల్లో ఏర్పాటుచేస్తున్నాం. ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. మంత్రి నారా లోకేష్ తో సమయం పంచుకునే అవకాశం లభించింది. చంద్రబాబునాయుడు గారి కుటుంబంతో నాకు 25 ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. లోకేష్ ఎంత చక్కగా పెరిగాడో అనే ఆనందం ఉందన్నారు.

### అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

అంతకుముందు విశాఖ చంద్రపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ టూల్స్ తో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఐ రోబోటిక్స్, స్టెమ్ రోబో, టింకర్ ఆర్బిట్స్, బేసిక్ బ్రెడ్ బోర్డ్ కిట్, ఏఐ ఎక్స్ ప్లోరర్ కిట్ లను పరిశీలించారు. వీటితో పాటు ప్రాజెక్ట్ కిట్, మెకాట్రాన్ కార్, స్మార్ట్ ఫార్మింగ్, రోబోటిక్ ఆర్మ్, డిజిటల్ డైస్ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు అరుణశ్రీ, భాగ్యలక్ష్మిలు రూపొందించిన స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టును పరిశీలించి సదరు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డితో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, వేపాడ చిరంజీవిరావు, ఇతర ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటీషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని



ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాలీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జే కే మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

## మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ కు సర్వాయి పాపన్న సేవా పురస్కార ప్రదానోత్సవం

**- అనంత రాజు గౌడ్ ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేసిన మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎనిమిదవ ఆవిర్భావ వేడుకలు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్, సోమన్న గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారాలకు ఎంపికైన మర్రిగూడ మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్ ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## వరదల వల్ల ముంపు ప్రాంతాల రైతులు, ప్రజలకు జరిగిన నష్టంను ప్రభుత్వం భరించాలి

అధ్యక్షతన బీజేపీ శాసనసభ పక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, పాల్వాయి హరీష్, పైడి రాకేష్ రెడ్డి, దన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తిచూపడంతోపాటు, వరదల వల్ల ముంపు ప్రాంతాల రైతులు, ప్రజలకు జరిగిన నష్టం, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

### కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

**హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**
అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నేటి నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ద్వారా వివరించే అవకాశాన్ని బీఆర్ఎస్ఎల్పీకి కల్పించాలని స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో అసెంబ్లీలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం రమేష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం



ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు- నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు- మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు-) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ టీ-÷-వట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.

## ఘనంగా సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము 8వ ఆవిర్భావ వేడుకలు.

**- గౌడ సోదరులకు 25 శాతం లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ ఇవ్వాలి**
**- పెండింగులో ఎక్సగ్రేషియా వెంటనే విడుదల చేయాలి**
**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
ఘనంగా సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము 8వ ఆవిర్భావ వేడుకలు. ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ నేషనల్ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ వి జి ఆర్ నారగొని సర్దార్ సర్వాయిపాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ గౌడ సంఘాల



సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బలరాజ్ గౌడ్ గాదగొని చక్రధర్ గౌడ్ వివిధ గౌడ సంఘాల నాయకులు గౌడ సోదరులకు 25 శాతం లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ ఇవ్వాలి పెండింగులో ఎక్సగ్రేషియా వెంటనే విడుదల చేయాలి హైదరాబాద్ లో ఉన్న కల్లు దుకాణాలపై ఉన్న నిషేధం ఎత్తివేయాలి. కల్తీ పేరుతో గౌడుల ఆత్మగౌరవం దెబ్బతిస్తున్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పెరు పెట్టాలి తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన గౌడ గీతా వృత్తిదారులు వివిధ రంగాల్లో గౌడుల సేవలు గుర్తించి సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు అందించి సత్కరించిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట కమిటీ రాష్టంలో గత 2 సంవత్సరాలుగా 700 మంది కి పైగా గీతా వృత్తిదారులు ప్రమాదాలకు గురై కుటుంబాలు ఎదిరి చేస్తున్నాయని దాదాపు 13 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.అలాగే గత ప్రభుత్వంలో గౌడులకు 15 శాతం లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ ఇచ్చామని ప్రస్తుత ప్రభుత్వం25 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట తప్పిందని వెంటనే అమలు చేయాలని జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పెరు పెట్టాలని కల్తీ పేరుతో కల్లు దుకాణాలు మూసివేయడం మంచిది కాదని గౌడ కులవృత్తిని దెబ్బ తీయాలని చూస్తున్నారని మన వృత్తిని కాపాడుకోవడానికి అందరం ఏకతాటిపై రావాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీతా వృత్తిదారునికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని సభనుదేశించి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.అలాగే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న గౌడ గీతావృత్తిదారులను గుర్తించి సర్దార్ సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు అందించటం ప్రతిభను గుర్తించి అన్ని గౌడ సంఘాలను బీసీ సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ సబాధ్యక్షత వహించగా రాష్ట గౌరవ అద్యక్షులు జోగు రవికుమార్ గౌడ్ రాష్ట ప్రధాన కార్యదర్శి పల0 సోమన్న గౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ బొంగులూరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు సోషల్ మీడియా కన్వీనర్ గణపతిరాజ్ గౌడ్ మరియు రాష్ట కమిటీ ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## పూజారి సాంబయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ, మురళీధర్ రావు

**- అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట మంత్రివర్యులు కొండా సురేఖ, మాజీ ఎంఎల్సీ మురళీధర్ రావు**

**పరకాల వెలుతురు ఆగస్టు 29:**
పరకాల వాస్తవ్యులు, మాదారం పీఏసీఎస్ మాజీ చైర్మన్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పూజారి సాంబయ్య మరణించగా ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు శుక్రవారం రోజున పరకాల పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారిని ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.





ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పూజారి సాంబయ్య మరణించడం బాధాకరం అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని తెలిపారు. పూజారి సాంబయ్య తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. తాను 1999లో మొదటిసారిగా శాసనసభ్యురాలుగా ఎన్నికైనప్పటి నుంచి ఒక సోదరిలాగా తనను ఆహ్వానించేవారన్నారు. సింగిల్ విండో చైర్మన్ గా పనిచేశారనీ కాంగ్రెస్ పార్టీ అంటే సాంబయ్య కి అమితమైన ఇష్టమని చెప్పారు. కొండా దంపతులు కూడా అంటే సాంబయ్య కి ఎనలేని అభిమానం అని చెప్పుకొచ్చారు. పూజారి సాంబయ్య మన అందరి మధ్యన లేకపోవడం తమకు తీరని లోటు అని మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

- త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీంల రీ-డిజైన్
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి
- ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీం సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, వెలుతురు ఆగస్టు 29:**
రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోరు కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు... పూర్తి వివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే కాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి." అని సీఎం సూచించారు.

### సమాచార అనుసంధానమే కీలకం

"క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి.. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీ-ఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ది అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా... సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను." అని చంద్రబాబు వెల్లడించారు.

### ఉమ్మడి కుటుంబాలే ఆస్తి

"ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. దీని కోసం పాపులేషన్ పాలసీని త్వరలో తెస్తాం. అధికారులు ఆ దిశగా కసరత్తు చేయాలి. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ-డిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చడంతోపాటు... కుటుంబాలు విడిపోకుండా చూస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

# రైతులకు దెబ్బమీద దెబ్బ !

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి





పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లులో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు- తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

## ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం

**- సాగు చేసే రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం**



**ఖమ్మం,ఆగస్ట్29( వెలుతురు):**

రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. ఖమ్మం, నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్ధం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ.25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు. మొక్కలను పెంచడానికి ఈ ప్రాంతంలోనే అధికారులు నర్సరీని కూడా ఏర్పాటు చేయనున్నారు. సబ్సిడీపై వారికి డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు జైపూర్ వద్ద ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కోసం తిప్పలు కూడా తప్పనున్నాయి. ఇక సాగు విషయానికి వస్తే ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని, నామమాత్రపు ఎరువులు వాడితే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.

## యూరియా సరఫరాలో అరకొర కేటాయింపులు

**- రైతుల అవస్థలు పట్టించుకోని ప్రభుత్వాలు**

**అనురావతి,ఆగస్ట్29( వెలుతురు):**

ఎరువులకు కొరత లేదని, త్వరలోనే యూరియా వచ్చేస్తుందని సర్కారు చెబుతుండగా పరిస్థితి అంత ఆశాజనకంగా ఏమీ లేదు. గత ఖరీఫ్ రాష్ట్రంలో 6.32 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2025 ఖరీఎ÷-లో కేంద్రం 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గించింది. ప్రభుత్వ గణాంకాల మేరకు... నెల వారీ అవసరాల మేరకు ఆగస్టుకు 4.67 లక్షల టన్నులు కావాలి. ఇప్పటికి 3.37 లక్షల టన్నులు వచ్చాయంటోంది. ప్రారంభ నిల్వలతో కలిపి 4.82 లక్షల టన్నులు అమ్ముడయ్యాయి. ఇంకా 1.52 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయి. విజయనగరం, మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆగస్టుకు అవసరమైన యూరియాలో భారీ లోటు- నెలకొంది. మార్కెఫెడ్ తీసుకున్న 70 శాతం యూరియాను తమ గోదాములలో నిల్వపెట్టి బాగా ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్), రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్) పంపుతామంటోంది. ఆ విధంగా పంపిన యూరియాలో అధిక భాగం స్థానిక అధికార కూటమి నాయకుల నియంత్రణలోకి వెళుతోంది. ఒక వైపు మార్కెట్లో యూరియా కనిపించకపోవడం మరోవైపు సహకార సంస్థలకు చేరిన ఎరువు సక్రమ పద్ధతిలో పంపిణీ జరగకపోవడంతో రైతులకు యూరియా అగచాట్లు- మరింత పెరిగాయి. రైతుల యూరియా కష్టాలను పరిష్కరించాల్సిన రాష్ట్ర టిడిపి కూటమి



ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాలతో మరిన్ని సమస్యలను సృష్టిస్తోంది. సబ్సిడీ భారాన్ని తగ్గించుకునేదాంట్లో భాగంగా యూరియా కేటాయింపులను తగ్గించిన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రాని అవసరమైన యూరియాను సాధించే బదులు, ఇక్కడికి వచ్చిన ఎరువులో అత్యధిక వంతు తానే తీసుకొని రైతులకు పంపిణీ చేయ నిశ్చయించడంతో కొత్త సమస్య ముందుకొచ్చింది. కేంద్రం నుంచి ఎపికి దిగుమతవుతున్న యూరియాలో 70 శాతం మార్క్ఫెడ్కు, తతిమ్మా 30 శాతం ప్రైవేటు డీలర్లకు అంది. ప్రభుత్వ ఈ చర్యను ఎరువుల కంపెనీలు, డీలర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సరిగ్గా యూరియా కొరత తలెత్తిన సమయంలో సర్కార్ తన వాటా పెంచడంతో కంపెనీలు రాష్ట్రానికి యూరియాను దాదాపు బంద్ చేశాయి. తాము యూరియా వ్యాపారం చేయబోమని డీలర్లు మొరాయిస్తున్నారు. దాంతో మార్కెట్లో అమాంతం యూరియా కనిపించని విపత్కర పరిస్థితి నెలకొంది. ఈ పరిణామంతో యూరియా కొరత మరింత తీవ్రమై రైతుల్లో ఆందోళన అధికమైంది. యూరియా కొరతను ఎలాగొలా మేనేజ్ చేయాలన్న హడావుడిలో ఎపి ప్రభుత్వం ఎరువుల పంపిణీపై తనకు కలిగిన అధికారాన్ని ఉపయోగించింది. అరకొరగా ఎపికి వస్తున్న యూరియాలో 70 శాతాన్ని మార్క్ఫెడ్కు స్వాధీనం చేసి, తతిమ్మా 30 శాతాన్ని ప్రైవేట్ డీలర్లకు వాటా వేసింది. రాష్ట్రంలో ఎక్కడికి రైల్వే రేక్ లొచ్చినా మార్ఫెడ్, వ్యవసాయాధికారులు 70 శాతాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. కాగా ఎరువుల కంపెనీలు యూరియా డిమాండ్ను క్యాష్ చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడు ప్రభుత్వం 70 శాతం యూరియాను తన ఖాతాలో వేసుకోవడంతో కంపెనీలు తమ లాభాలు పోతాయని రాష్ట్రానికి మొత్తానికే యూరియా సరఫరాను నిలిపేశాయని తెలిసింది. డీలర్లు కూడా తమకు యూరియా వద్దని తిరస్కరిస్తున్నాయని సమాచారం.

## గిడుగు రామ్మూర్తి జయంతి

### నేడు తెలుగు భాషా దినోత్సవం

**విజయనగరం,ఆగస్ట్29( వెలుతురు):**

తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు కోసం ఎంతగానో కృషి చేశారు. ఆయన ఉద్యమ ఫలితంగా వాడుక భాషకు మర్యాద దక్కింది. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, తెలుగులో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడైనారు. గిడుగు రామ్మూర్తి జనవరి 22, 1940న మరణించారు. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగస్టు 29 ని 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకుంటున్నాము. ఆగష్టు 29, 1863న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. తండ్రి వీర్రాజు పర్వతాలపేట ఠాణాలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తుండేవారు. చిన్న వయస్సులోనే రామమూర్తి తండ్రిని కోల్పోయారు. విజయనగరంలో మేనమామగారి ఇంట్లో ఉంటూ రామమూర్తి చదువు కొనసాగించారు. 1879లో



మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు.ఆ రోజుల్లో గురజాడ అప్పారావుకు సహాధ్యాయి... ఆరోజుల్లోనే అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరభాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నారు. సవరభాషలో పుస్తకాలు రాసి సొంతడబ్బుతో స్కూళ్ళు పెట్టి అధ్యాపకుల జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913లో 'రావ్ బహదూర్' బిరుదు ఇచ్చారు. భాషాశాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న పుస్తకాలు చదివి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చుకొన్నారు. ముప్పై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కోశాన్ని నిర్మించారు. మద్రాసు ప్రభుత్వం వారు గిడుగు ఆంగ్లంలో తయారుచేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931లోను, సవర-ఇంగ్లీషు కోశాన్ని 1938లోను అచ్చువేశారు. 1934లో ప్రభుత్వం అతనికి 'కైజర్-ఇ-హింద్ ' అనే స్వర్ణ పతకాన్నిచ్చి గౌరవించింది.

## సిఎస్ పదవీకాలం పొడిగింపు పట్ల హర్షం వ్యక్తం

**-సిఎస్ ని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమి టీ (జేఏసీ) ప్రతినిధులు ఘన సత్కారం...**



**వెలుతురు, హైదరాబాద్ ఆగస్టు 29 :**
తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు పదవీకాలం 7నెలలు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సిఎస్ ని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమి టీ (జేఏసీ) ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియే షన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ తదితరులు ముఖ్య కార్యదర్శిని కలిసి అభినం దనలు తెలియజేశారు. అధికార వ్యవస్థకు మార్గనిర్దేశకులుగా వ్యవ హరిస్తూ, పాలనాపరమైన నైపు ణ్యంతో రాష్ట్ర అభివృద్ధికి సిఎస్ చేస్తున్న సేవలను వారు కొనియా డారు. పదవీకాలం పొడిగింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు అందరికి ఉండాలి...

**- యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్**



**కూకట్ పల్లి ఆగస్ట్ 29 వెలుతురు :**
గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ, ఎన్టీఆర్ నగర్ శివాలయం, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఆయన శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని యువనేత చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గణేష్, మల్లేష్, మహేష్, నాగరాజు, వెంకట కృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో గణేష్ నిమజ్జనం కోసం బేబీ పాండ్స్ ఏర్పాటు..

**- ప్రజలందరూ వినియోగించుకోవాలి..**

**- కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..**




**కూకట్ పల్లి ఆగస్టు 29 వెలుతురు:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో వినాయక నిమజ్జనం కోసం కూకట్ పల్లి చిత్తారమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన బేబీ పాండ్ ను జిహెచ్ఎంసి అధికారులు ఏఈ ప్రసన్న తో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఈ బేబీ పాండ్స్ లో మూడు అడుగుల లోపు ఉన్న గణేష్ విగ్రహాలను పర్యావరణాన్ని పరిరక్షించే ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈ బేబీ పాండ్స్ లో నిమజ్జనం చేయాలని ప్రజలందరూ దీన్ని వినియోగించుకోవాలని కోరారు.

## కూకట్ పల్లి బీజేపీ కార్యాలయం గణేష్ మండపం వద్ద ఘనంగా కుంకుమార్చన..

**కూకట్ పల్లి ఆగస్ట్ 29 వెలుతురు:**
కూకట్ పల్లి బిజెపి కార్యాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ వినాయక భక్త బృందం వారి గణపయ్య మండపంలో కమిటీ చైర్మన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు దాక్షాయని దంపతుల సౌజన్యంతో శుక్రవారం గణనాధుని వద్ద కుంకుమార్చన పూజ



నిర్వహించి మహిళలకు పసుపు బొట్టు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ "గణనాథుని ఆరాధన వలన మన కుటుంబాలలో ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌఖ్యం కలుగుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని" ఆకాంక్షించారు. అలాగే మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో ప్రధానమని, అలాంటి పవిత్ర కార్యక్రమాల్లో వారిని భాగస్వామ్యం చేయడం గణపయ్య ఆశీస్సులు అందరికీ మరింతగా లభించేలా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, బిజెపి నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోలా రమేష్ ను సత్కరించిన మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
హైద్రాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్, సోమన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ ఆవిర్భావ వేడుకలు మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారాల ప్రదానోత్సవంలో కోలా రమేష్ ను సత్కరించిన మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పురస్కారాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల






సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలి వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, బీసీ సమైక్య అధ్యక్షులు ఎస్ దుర్గయ్య గౌడ్, అఖిలభారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరేళ్ల వేములయ్య గౌడ్, పంజాల జై హింద్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, అనంత రాజు గౌడ్, శేఖర్ గౌడ్, పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్, ఏడుకొండలు గౌడ్, బత్తిని లత గౌడ్, దామోదర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉపనిషత్తులు అంటే బ్రహ్మవిద్య ఆచార్య మసన చెన్నప్ప



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
శ్రీధర్ ప్లాజా నటరాజు రెసిడెన్సి అపార్ట్మెంట్లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు ఆచార్య మసన్న చెన్నప్ప గారిచే ఉపనిషత్తుల సారాంశంపై ప్రసంగించారు మసన చెన్నప్ప మాట్లాడుతూ వేదాల తరువాత ఉపనిషత్తులు ఎక్కువగా చదువుతారు వేదాలు నాలుగు ఉపనిషత్తులు సుమారు 500 పైగా ఉన్నాయని అందులో భాగంగా శంకరాచార్యులు గారు 10 ఉపనిషత్తులకు వ్యాఖ్యానం రాశారు ఉపనిషత్తు అంటే బ్రహ్మ విద్య లౌకిక విద్య అంటే క్లాసు రూమ్ లో చెప్పే విద్యను లౌకిక విద్య అంటారు బ్రహ్మవిద్య అంటే మానవులకు ముక్తిని మోక్షాన్ని కలిగించేది బ్రహ్మ విద్య ఉపనిషత్తులో సారాంశం ఏమిటి భగవంతుడు అందరిలో ఉన్నాడు అందరిలో భగవంతుడు ఉన్నాడనిదే సారాంశం సర్వభూతేసి భగవంతుడు అన్ని ప్రాణులలో ఉన్నాడు రా అన్నిప్రాణాలలో భగవంతుడు ఉన్నాడనేది ఉపనిషత్తుల యొక్క సారాంశం అని %శ్రీ% ఆచార్యమసన చెన్నప్పగారు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు శ్రీధర్ప్లాజా అపార్ట్మెంట్ సెక్రటరీ రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ ఉపనిషత్తుల్లో మాండకోపోనిస్తూ అందరూ చదువుకోవాల్సిన బాధ్యత



మనందరి పైన ఉన్నది వేదాలు ఎంత ముఖ్యమో ఉపనిషత్తులు కూడా అంతే ముఖ్యమని రామకృష్ణ ప్రసంగించారు కార్యక్రమం మొదటగా మహిళా భక్తురాలు విష్ణు సహస్ర పారాయణం చేశారు ఆధ్యాత్మిక ప్రసంగం ముగిసిన తర్వాత కమిటీ సభ్యులు ఆచార్యమసన చెన్నప్ప కి సన్మానించారు ఈ



కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీఎం రావు రాధ శ్రీనివాస్ శ్రీలత మురళి వినేష్ రామమూర్తి తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు

## సీపీఎస్ పెన్షన్ వద్దు పాత పెన్షన్ ముద్దు






**- తెలంగాణ జేఏసీ పిలుపు**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
తెలంగాణ జేఏసీ పిలుపు ప్రకారం డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లో పోస్టర్ ఆవిష్కరణ జరపబడినది. ఇట్టి కారయక్రమములో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ TMHGO అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు, కార్య దర్శి సునీల్ రాజ్, TNGO మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శి కిరణ్ రెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి TNGO-DH వింగ్ కార్యదర్శి హరి గారు, మరియు నరసింహారెడ్డి, ప్రభాకర్ లతో పాటు TGO,TNGO సభ్యులు పాల్గొన్నారు. September 1వ తరీకున RTC కళ్యాణ మండపం, బాగ్లింగంపల్లి, హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన" పాత పెన్షన్ సాధన పోరాట సభకు మెడికల్ అండ్ హెల్త్, TNGOలు మరియు ఇతర ఉద్యిగులు అధిక సంఖ్యలో హాజర్ అయి సభను జయప్రదం చేయాలని TMHGO అధ్యక్షులు, TNGO-అధ్యక్షులు,TNGO-DH wing మరియు అధ్యక్షులు పిలుపునిచ్చారు. అదే విధంగా జిల్లా స్థాయీ TGO మరియు TNGO కార్యవర్గ సభ్యులు ఇతర ఉద్యోగులతో కలసి తమ తమ జిల్లా JAC నిర్వహిస్తున్న




కార్యక్రమాలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు.

## సమరానికి సిద్ధమైన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ

**- పింఛను ద్రోహ దినం పిలుపు**

**మేడ్చల్ జిల్లా వెలుతురు ఆగస్టు 29:**
గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు , పెన్షనర్లు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు, ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా బి. రవి ప్రకాష్, సెక్రటరీ జనరల్ జి. వినోద్ ప్రకటించిన ప్రకారం, రాబోయే సెప్టెంబర్ 1, 2025న ఉదయం 11:00 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో "పింఛను ద్రోహ దినం"ను నిర్వహించనున్నారు. ఈ





సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అదే రోజున మధ్యాహ్నం 3:00 గంటలకు హైదరాబాద్‌లోని వి.ఎస్.టి. రోడ్డులో ఉన్న ఆర్టీసీ కళాభవన్ (కళ్యాణ మండపం), భాగ్‌లింగంపల్లిలో "పాత పెన్షన్ సాధన పోరాట సభ" ను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందు TEJAC పోస్టర్‌ను విడుదల చేసి, అనంతరం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) విజయేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, సెప్టెంబర్ 1, 2025న జరగబోయే పింఛను ద్రోహ దినం మరియు పాత పెన్షన్ సాధన పోరాట సభకు సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TEJAC) ఆధ్వర్యంలో పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా TEJAC ఛైర్మన్ , టీఎన్జీఓ అధ్యక్షుడు రవి ప్రకాశ్, TEJAC ప్రధాన కార్యదర్శి , టీజీవో అధ్యక్షుడు జి. వినోద్, టీజీవో కార్యదర్శి కురుమూతి, ట్రెసా అధ్యక్షుడు సుధాకర్, టీజీవో ప్రచార కార్యదర్శి రవీందర్, టీఎన్జీఓఎస్ జిల్లా కార్యదర్శి బి. భరత్ కుమార్, టీఎన్జీఓఎస్ కోశాధికారి శేష సాయి గిరికాంత్, ఉపాధ్యక్షుడు రవిచంద్రన్, అశ్విని, కలెక్టర్ కార్యాలయ యూనిట్ అధ్యక్షకార్యదర్శులు కార్తిక్ / కిశోర్, కోశాధికారి లింగాల అక్షయ్, మెడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, మల్కాజ్‌గిరి యూనిట్ కార్యదర్శి అరుణ, కోశాధికారి సత్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జేపల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**- ఆలయ అభివృద్ధి విశేషంగా కృషి చేస్తాం**

**-ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు, యువత**



**వెలుతురు, చారకొండ ఆగస్టు 29 :**
జేపల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన కమిటీని గ్రామ పెద్దల సమక్షంలో శు క్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఆలయ కమిటీ చైర్మన్ గా మల్లె పాకుల వెంకటయ్య (పోలీస్), వైస్ చైర్మన్ గా వంకేశ్వరం వెంకటయ్య (కిరణం షాపు), ప్రధాన కార్యదర్శి గా మల్లెపాకుల వెంకటయ్య (లైన్ మెన్), కోశాధికారిగా వంకేశ్వరం చిన్న రమేష్, సహాయ కార్యదర్శిగా మల్లెపాకుల సైదులు, సంయుక్త కార్యదర్శి గా మల్లెపాకుల పరుశు రాం ఎన్నికయ్యారు. ఆలయ కమిటీ సభ్యులుగా వి.ఎల్లయ్య, వి.చిన్న వెంకటయ్య, వి.వెంకటయ్య (ట్రైల ర్) యం. శ్రీనివాసులు, వి. సత్యనా రి, యం. అరవింద్, యం. బిక్షపతి, యం. రాంబాబు, యం. రఘు నంద న్, యం. సాంబశివుడు, యం సం జీవ, యం.యాదగిరి, యం. పెద్ద శేఖర్, వి.వెంకటయ్య, యం. చిన్న శేఖర్, యం. చిన్న సైదులు, వి. పెద్ద రమేష్, వి. మధు, వి. వెంకట్ నారీ, వి.రాకేష్, వి. నరేం దర్, వి.కుమార్, వి.మహేష్ (అంజి), యం. మహేష్, యం.అరుణ్ తేజ, యం. అజ య్, వి.రాంబాబు తది తరులు ఎన్నికయ్యారు. అంతకు ముందు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అమ్మవారికి కొబ్బరికా యలు కొట్టి పూజలు నిర్వహించా రు. ఆలయ పునః నిర్మాణ అభివృ ద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి మల్లెపాకుల వెంకటయ్య (సీనియర్ లైన్ మెన్) రూ. 10వేలు, మాజీ వార్డు సభ్యు లు మల్లెపాకుల అరవింద రూ.5 వేలు, వంకేశ్వరం మధు రూ.5వేలు మొదటి రోజున విరాళంగా అందజే శారు.

# దుబ్బాక గ్రామంలో 2003-2004 ఏడవ తరగతి బ్యాచ్ ఆర్థిక సహాయం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 29**
2003-04 7th బ్యాచ్ దుబ్బాక వారు వారి తోటి బాల్యంలో చదువుకున్న మిత్రుడు నన్నేపాక రాంకుమార్ వారి తండ్రి నన్నెపాక యాదయ్య అనారోగ్యం కారణంగా చనిపోవటం జరిగింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ 7th (2003-04) బ్యాచ్ వారు 17,000 వేల రూపాయలు మరియు 50 కేజీల బియ్యం ఆర్థిక సాయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి తోటి స్నేహితులు పాల్గొన్నారు.

# సిరిపురం గ్రామంలో పోరుబాట యాత్ర

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 29**



సిరిపురం పోరుబాట యాత్రలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి కి గ్రామంలో ఉన్నటువంటి మౌలిక సమస్యలు మీద జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య అంబటి మల్లారెడ్డి నివేదిక ఇస్తూ ఏడవ వార్డులో మంచినీటి వాటర్ ప్లాంట్ ను ఓపెన్ చేయాలని అట్లాగే సిరిపురం నుండి పెద్ద కాపర్తి వరకు బీటీ రోడ్డును అలాగే వెలిమినేడు నుండి తుమ్మలగూడెం వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని, అలాగే ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం నుండి నర్సరీ వరకు రోడ్డు అంతా వర్షం పడటం వల్ల గుంతల మయం అయ్యింది. తక్షణమే మట్టిని పోయించాలని అలాగే వాటర్ ప్లాంట్ ముందు మోరి సదుపాయం సరిగ్గా లేకపోవడం వలన ఆ నీరు అంతా పక్కనే ఉన్నటువంటి ముత్యాలమ్మ గుడి ఆ నీటితో మునిగిపోవడం జరిగింది. అట్టి నీరునంతా తొలగించి మోరిల పొంటి దోమల ఈగల నివారణకై బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని, అలాగే వడ్డెర వాడలో మంచినీటి సమస్యను తీర్చాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాల భాస్కర్, అంబటి సురేందర్ రెడ్డి, దోమలపల్లి నరసింహ, మోటే స్వామి, దాడి మల్లారెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు సిల్వేరు రమేష్, ఎండి షరీఫ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 29**



గ్రామం, ఇంద్రపాలనగరంలో, గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న,హెల్త్ డిపార్ట్మెంట్ ఎం.ఎల్.హెచ్.పి, జ్యోతి, చెరువు దగ్గర గణేష్ నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న,ఆశ వర్కర్లు,భూతం,బాలమణి, భూతం,వసంత గ్రామ పెద్దలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గడ్డం శీను కు సన్మానం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 29**
పెద్దలు కవి రచయిత పరిశోధకులు విమర్శకులు సహృదయాలు స్నేహశీలి డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య పిలుపు మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రామన్నపేట లో మాతృభాష దినోత్సవ సందర్భంగా గడ్డం శీను ను ప్రధాన వక్తగా పిలవడం జరిగింది. గడ్డం శీను



మాట్లాడుతూ మీ ఆహ్వానం ఆనందం భరితం అని అధ్యాపక బృందానికి తెలిపినాడు. మన పల్లె పాట నన్నుగన్న నా పల్లె తల్లి రా పాటను విద్యార్థులకు అధ్యాపకులకు చూపించడం జరిగింది. వారు ఎంతో సంతోషించి పల్లె గొప్పతనం గురించి వివరించడం జరిగింది. గడ్డం శీనుకు సన్మానం చేయడం జరిగింది. గడ్డం శీను మాట్లాడుతూ ఎంత మంచి ఆదరణ




ఆప్యాయతలు చూపించిన కళాశాలకు ప్రధానా చార్యులకు, అధ్యాపక బృందానికి ముఖ్యంగా కృష్ణ కౌండిన్యకు అందరికీ హృదయపూర్వక నమస్సుమాంజలను తెలిపినాడు.

# వీపనగండ్ల రెవెన్యూ కార్యాలయానికి స్వంత భవనం నిర్మించాలి

**- 40 ఏళ్ల కిందట ఏర్పడిన మండలానికి స్వంత భవనం లేకపోవడం సిగ్గుచేటు**

**- వీపనగండ్లలో మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**

**వీపనగండ్ల వెలుతురు ఆగస్టు 29:**
వీపనగండ్ల మండలం ఏర్పడి 40 సంవత్సరాలు అవుతున్నా... రెవెన్యూ కార్యాలయానికి స్వంత భవనం లేకపోవడం సిగ్గుచేటని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం వీపనగండ్ల మండల రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి వసతులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తున్న నాయకులు ప్రజల అవసరాలు మాత్రం తీర్చే ప్రయత్నాలు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈప్రాంతం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై...మూడవ సారి రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న జూపల్లి కృష్ణారావు గారు ప్రత్యేక దృష్టి సారించి రెవెన్యూ కార్యాలయానికి స్వంత భవనం నిర్మించడంతో పాటు మండలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. పసుపు, మిర్చి, స్పైసెస్ బోర్డులాగే ఈ మండలంలో మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని, అలాగే మామిడి మార్కెట్ లేక హైదరాబాద్ కు రైతులు వ్యయప్రయాసలతో వెళ్తున్నారు




కాబట్టి స్థానికంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. మామిడి ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించి, మహిళా సంఘాలను ఏకం చేసి చిన్న నుంచి భారీ పరిశ్రమలను స్థాపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, దేవర శివ, బత్తుల జితేందర్, రాఘవేందర్, కృష్ణప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# హృదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విత్తన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ


**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
వినాయక చవితి సందర్భంగా, హృదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విత్తన మట్టి గణపతి విగ్రహాన్ని, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హగ్డే ఐపీస్ కి, మిస్ ఇండియా వరల్డ్ 2020 మానస వారణాసి కి మరియు మాదాపూర్ డీసీపీ డా. శ్రీ జి వినీత్ ఐపీస్ గారికి హృదయం ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ అమ్ముల మధుకర్ యాదవ్ అందచేశారు. అలాగే హైదరాబాద్ లోని కేబీఆర్ పార్క్ ఆవరణలో విత్తన మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హృదయం ఫౌండేషన్ ప్రెసిడెంట్ అమ్ముల మధుకర్ యాదవ్, సభ్యులు వినయ్ గారు, దేవా, నాగరాజు, జీహ్ చ్ ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా, మనం పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, దైవారాధన చేసిన పుణ్యాన్ని కూడా పొందుతాము అని ఈ సందర్భంగా మధుకర్ యాదవ్ తెలిపారు.



# గణనాథునికి కుంకుమ పూజలు

**- నిత్య పూజలు చేసిన మహిళలు..**

**- అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించేందుకు భక్తులు, మహిళలు తరలి వచ్చారు.. అంజనీ పుత్ర సంస్థ కార్యాలయ ఆవరణ లో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గణనాథుని వద్ద మహిళలు కోలాటాలు ఆడి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రేమను రాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. అనంతరం మహిళా మణులతో 3000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, సంస్థ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# చిల్లం చర్ల రామారావును పరామర్శించిన డా"అనిల్ గుప్తా, -సమ్మిగౌడ్ చిలువేరు..





**కేసముద్రం వెలుతురు ఆగస్టు 29:**
కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత్త చిల్లం చర్ల రామారావు సతీమణి సమత ఇటీవల అనారోగ్యంతో మరణించగా హైదరాబాద్ ఎల్బీనగర్ లోని గ్రీన్ హిల్స్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి రామారావు, వారి పిల్లలు శ్వేత, శ్రావ్య లను పరామర్శించి,వారి కుటుంబం తో ఉన్నటువంటి బంధాన్ని గుర్తుచేసుకొని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి సమత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, డాక్టర్ బోనగిరి అనిల్ గుప్తా. ఈ పరమార్శలో వీరి వెంట శ్రీరాం శెట్టి రఘు, భవిరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్, భవిరిశెట్టి రాజేశ్వరరావు,శ్రీరంగం ఉపేందర్, మాలే కలినాథ్ తదితరులు ఉన్నారు.

# ఖైరతాబాద్ శ్రీ వినాయక స్వామికి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంబీ కృష్ణ యాదవ్ దంపతులు

**- ప్రజలు, ఉద్యోగులు, అధికారులు సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నాము ఎంబీ కృష్ణ యాదవ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
శుక్రవారం రోజున ఉదయం ఖైరతాబాద్ శ్రీ వినాయక స్వామికి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాము ప్రజలు. ఉద్యోగులు.అధికారులు. సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నాము ఈ కార్యక్రమంలో ఎం బి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు అఖిల భారత యాదవ మహాసభ మహిళా అధ్యక్షురాలు ఎంబి దుర్గా మాధవి యాదవ్ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు శంకర్ హెూంగార్డ్ సంక్షేమ సంఘం నాయకుడు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం నివేదికలో చర్చకురావాలి: బీర్ల ఐలయ్య

**హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**
కాళేశ్వరం కమిటి నివేదికను అసెంబ్లీలో పెడతామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రావాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలకు కెసిఆర్ సమాధానం చెప్పుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ..కెసిఆర్ సభలో మాట్లాడతానంటే తమ సమయం కూడా ఇస్తామని, బిసి రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలియజేశారు. మంచి పాలన అందిస్తున్నందుకు మమ్మల్ని తిడతారా? అని ఐలయ్య ప్రశ్నించారు.

## ఖేడ్ మున్సిపాలిటీ వార్డుల్లో పర్యటించిన ఎంఐఎం అధ్యక్షుడు మొహీద్ పటేల్



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 29 :**
నారాయణఖేడ్ పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ గురువారం పలు మున్సిపాలిటీ వార్డులను సందర్శించారు. వార్డ్ 12, 13తో పాటు వెంకటేశ్వర థియేటర్ పరిసరాలు, కాశీ విశ్వనాథ దేవాలయం, బడి మస్జిద్, ఖురేషీ మస్జిద్, ముత్యాల పోచమ్మ దేవాలయం తదితర కాలనీలలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను పరిశీలించి, వాటి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, మున్సిపాలిటీ కమిషనర్‌లను డిమాండ్ చేశారు. ప్రజలతో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి, వారి సమస్యల పరిష్కారానికి ఎంఐఎం పార్టీ కృషి చేస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంఐఎం నాయకులు మజ్హార్, చంద్ పాషా, సల్మాన్ పటేల్, అయ్యూబ్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.


## నారాయణఖేడ్ స్థానిక మున్సిఫ్ కోర్టు నందు బార్ అసోసియేషన్



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 29 :**
నారాయణఖేడ్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాసెసర్ గా విధులు నిర్వహించి నేటి రోజున పదవి విరమణపొందిన శ్రీ మారుతి యొక్క పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి శ్రీ శ్రీధర్ మంథని పాల్గొన్నారు. న్యాయమూతిగారు మాట్లాడుతూ శ్రీ మారుతి న్యాయవ్యవస్థకే అందించిన ఆయన సేవలు చిరస్మరణీయం అంటూ అవి ఎప్పటికీ మరువలేము అందుకు కోర్టు సిబ్బంది తో న్యాయవాదులు అందరం కూడా తన సేవలను గుర్తుపెట్టుకుంటామని అలాగే ఇట్టి సేవను అందించిన శ్రీ మారుతి తన జీవితకాలమంతా తన కుటుంబం తో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని వారిని దీవించి భగవంతుని కోరుతున్న అని కోరారు. కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజిరెడ్డి గారు, ఎ జి పి సాయిలు, సీనియర్ న్యాయవాదులు మారుతి రెడ్డి, న్యాయవాదులు రాజు నాయక్, విష్ణువర్ధన్, డానీ, మొహీద్ పటేల్ పాల్గొన్నారు.

## రాజీ మార్గంలో కేసులను పరిష్కారం చేసుకోండి

**- న్యాయ వాదులు, పోలీసు ఉన్నతాధికారులతో సమావేశమైన న్యాయమూర్తులు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కోర్టు ఆవరణలో న్యాయ వాదులు, పోలీసు ఉన్నతాధికారులతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దాసరి బ్లెస్సి సమావేశమయ్యారు. ఈ సందర్బంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ వన్ టైమ్ సెటిల్మెంట్ పద్ధతిలో రాజీ మార్గం ద్వారా పరిష్కరించదగ్గ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. న్యాయ వాదులు, పోలీసు ఉన్నతాధికారులు లోక్ ఆదాలత్ పై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసును రాజీ చేయడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదా చేసినవారమవుతామని అన్నారు. కాక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. లోక్ ఆదాలత్ పై ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న స్థానిక తహసీల్దార్ ని గాని, పోలీసు అధికారులకు గాని, న్యాయ వాదులను గాని, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు, పోలీసు ఉన్నతధికారులతో పాటు కోర్టు కానిస్టేబుళ్లు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది మరియు పారా లీగల్ వాలంటీర్ పాల్గొన్నారు.

## టెక్ మహేంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ దొరకడం బాధాకరం

**- దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులు మత్తుకు బానిసలు కావడం దురదృష్టకరం**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ లోని బహదూర్ పల్లి లో టెక్ మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ దొరకడం దురదృష్టకరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి భవిష్యత్తులో వారి పిల్లలు ఎంతో ప్రయోజకులవుతారనీ లక్షల రూపాయలు హేచ్చించి కాలేజీల్లో హాస్టల్లో చేర్పించితే ఈ విధంగా చెడు వ్యసనాసులకు బానిసకావడం దురదృష్టకరమన్నారు.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులు ఈ విధంగా మత్తుకు బానిసలై తల్లిదండ్రులకు బాధలను మిగల్చవద్దని అన్నారు. వర్సిటీ డ్రగ్స్ విక్రయాలకు కేంద్రంగా మారడం దురదృష్టకరమని వెంటనే వీసీ రాజీనామా చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# నీళ్లు నిలిచిన పంట పొలాలను కాపాడుకోవాలి

**- జహీరాబాద్ డివిజన్ లో దాదాపు 1511 ఎకరాలలో వివిధ పంటలలో నష్టం...**

**- రైతులకు పలు సూచనలు చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను శుక్రవారం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి రైతులతో కలిసి జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి-డి గ్రామంలో పర్యటించి పత్తి, సోయాబీన్, పెసర, మినుము చేనులలో నీరు నిలిచి ఉండటం గమనించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు,



జహీరాబాద్ రైతులకు పాటించవలసిన మెళకువలు తెలియజేయడమైనది. 1.మొదటగా వీలు అయితే చేనులో నిలిచిన నీటిని బయటకు కాలువల ద్వారా ఖాళీ చేయాలి. 2.ప్రస్తుత అననుకూల పరిస్థితులలో పైరు భూమి నుండి ఎలాంటి పోషకాలను గ్రహించలేదు కావున, పైపాటుగా పోషకాలను పిచికారి చేయాలి అని తెలిపారు. దీనిలో భాగంగా మల్టీ-కె (13-0-45) లీటరు నీటికి 10 గ్రా. చొప్పున పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు. 3.మెగ్నీషియం, బోరాన్ లాంటి సూక్ష్మ పోషకాల లోపం గమనించినట్లయితే నివారించుకోవడానికి మెగ్నీషియం సల్ఫేట్ (MgSo4) 10 గ్రా. మరియు బోరాన్ 2 గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు. 4.పై పాటుగా నత్రజని ఎరువులు వేయరాదు అని కోరారు. అలాగే రసం పీల్చే పురుగు గమనించినట్లైతే స్థానిక మండల వ్యవసాయ అధికారిని గాని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి తగు నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. జహీరాబాద్ డివిజన్ లో ఇప్పటి వరకు 1065 మంది రైతులకు సంబంధించి దాదాపు 1511 ఎకరాలలో వివిధ పంటలలో నష్టం జరిగిందని ప్రాథమిక నివేదిక పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్, ప్రదీప్ కుమార్, ఆత్మ బి.టి.యం చరణ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నామ మాత్రంగా మరుగుదొడ్లు...

**- ఇబ్బంద్దులు పడుతున్న విద్యార్థినులు**

**- జహీరాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు ఎంజి దుర్గయ్య...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని అధిక పాఠశాలలో విద్యార్థినిలకు మరుగుదొడ్లు, టాయిలెట్స్ లేక అమ్మాయిలు అనేక అవస్థలకు గురి అవుతున్నారని బిజెపి జహీరాబాద్ మండల శాఖ అధ్యక్షులు ఎంజి. దుర్గయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మండల బీజేపీ ముఖ్య నాయకులతో కలిసి శుక్రవారం స్థానిక మండల విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జహీరాబాద్ మండల పరిధిలోని అధిక పాఠశాలలో మంచినీటి వ్యవస్థ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా వండడానికి సరైన వంట గదులు లేకపోవడం, పాఠశాలకు ప్రహరీ గోడలు లేక చుట్టుపక్కల



నుండి పశువులు క్రిమి కీటకాలు వస్తున్నాయని అన్నారు. దీనివల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురి అవుతున్నారని తెలిపారు. ఇలాంటి అనేక సమస్యలు జహీరాబాద్ మండలంలోని అధిక పాఠశాలలో ఉన్నాయని, వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే పరిష్కరించాలని మండల విద్యాధికారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ విశ్వనాథ్ యాదవ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు గాజుల జగనాథం, మోహన్, మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, గొల్ల నర్సింలు, బిజెపి నాయకులు ఆంజనేయులు, సంగారెడ్డి రాము, వేణు, గోపాల్ కడిగే, రాజిరెడ్డి, మాణిక్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చాకలి కృష్ణ, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

**- జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు....**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా గణేష్ విగ్రహాల నిమజ్జనం కొత్తూరు బి లోగల నారింజ లోనే నిర్వహించడం జరుగుతుందని జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు అన్నారు. ఈ సందర్బంగా వారు ముఖ్యంగా అల్గోల్ చౌరస్తా ( మెహ్ఫిల్ హొటల్ ) నుండి నారింజా వాగు వరకు గల రోడ్డు ను పరిశీలించి దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. అదేవిదంగా గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని గణేష్ నిమజ్జనం (కొత్తూర్ శివారులోని నారింజ బ్రిడ్జి వద్ద) కట్టుదిట్టంగా తగు ఏర్పాట్లను చేయాలని, ఆర్ అండ్ బి, ఎమ్మార్వో, మున్సిపల్, పోలీస్, విద్యుత్



తదితర శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వర్షాల కారణంగా వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున అధికారులు, నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్వాహకులు అధికారులతో సమన్వయంగా ఉంటూ శోభాయాత్రలను మరియు నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా



నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షులు కళ్లెం రవి, వెంకట్, గణేష్, వెంకట్ సాగర్, అక్షయ్ దేశ్పండే తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలి

**- అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలి...**

**- సంబధిత శాఖ అధికారులకు ఆదేశించిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 29:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో సెప్టెంబర్ 4న జరుగనున్న గణేష్ నిమజ్జనోత్సవానికి ప్రధాన రహదారులు, జహీరాబాద్ మండల కొత్తూరు నారింజ ప్రాజెక్ట్ సమీపంలో విద్యుత్ దీపాలకు సంభందించి అన్ని శాఖల అధికారులకు వెంటనే పనులు పూర్తి చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఆదేశించారు. ఈ






సందర్భంగా శుక్రవారం అల్గోల్ ప్రధాన రహదారి నుండి కోత్తూర్ వరకు ప్రధాన రహదారులను, నారింజ ప్రాజెక్టును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్. సిద్ధం ఉజ్వాల్ రెడ్డి లతో కలిసి పర్యవేక్షించారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కోరారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్, డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, జగదీశ్వర్ రెడ్డి, బాణోత్ రాజు నాయక్, జగదీశ్ గుప్తా, సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంగప్ప ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన విజయ్ రాథోడ్ ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి భాస్కర్ బృందం

**- ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటానని హామీ...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 29:**

ఇటీవల శ్రావణ మాసన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రనికి దైవదర్శనం అనంతరం తిరుపతి నుంచి స్వస్థలానికి తిరిగి వచ్చే క్రమంలో సంగారెడ్డి జిల్లా నియోజకవర్గం కోహిర్ మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులో రాత్రి 4 గంటలకు వాహనానికి ప్రమాదం జరగడంతో అందులో ప్రయాణిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు విజయ్ రాథోడ్ కు తీవ్రంగా గాయలై ఎడమ కాలు విరిగిపోయింది. వైద్యం నిమిత్తం పట్టణంలోని సన్రోహి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. గురువారం రాత్రి న్యాల్కల్ మండల తాజా మాజీ జడ్పిటిసి బోడా భాస్కర్ బృందం విజయ్ రాథోడ్ స్వగృహానికి విచ్చేసి యోగక్షేమాలు, ఆరోగ్యం విషయం వాకబు చేసి పరామర్శించి మనోధైర్యం ఇస్తూ కొద్దీ మొత్తం ఆర్థిక సహకారం అందించి ముందు ముందు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భాస్కర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తుంకుంటా మాజీ సర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు మొహమ్మద్ జుబేర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహశీల్దార్ కు వినతిపత్రం





**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 29:-**

తెలంగాణ రాష్ట్ర భాజపా పార్టీ శాఖ పిలుపు మేరకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు జిల్లా రథ సారథి భైరి శంకర్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగరి జానకిరామ్ గౌడ్ మరియు మండల అధ్యక్షుడు పిట్ల పోచయ్య ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా శుక్రవారం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా జానకిరామ్ గౌడ్ వారు మాట్లాడుతూ....ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతుల రెండు లక్షల రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్ రెండువేల నుండి నాలుగు వేలకు పెంచుటకు గాని వికలాంగుల పింఛన్లు మహిళలకు ఇరవై ఐదు వందలు భృతి ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు నిర్వహణలో అవకతవకలు జరుగకుండా అర్హులకు మాత్రమే లబ్ది పొందేలా చూడాలని కోరారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తాటి విట్టల్ స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ యాదగిరి మాజీ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్,కిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,మున్సిపల్ జనరల్ సెక్రెటరీ పోతరాజు శరత్,మండల ఉపాధ్యక్షుడు రాజు మరియుమండల జనరల్ సెక్రెటరీ శేఖర్ తదితరులు పాల్గొన్నరు.

## భారీ వర్షాల కారణంగా జిల్లాలో నిండుకుండలా చెరువులు

**- వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త**

**- పోలీసులు పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి.**

**- అధికారుల అప్రమత్తంగా ఉండాలి**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు -29:-**

భారీ వర్షాలు వరదల కారణంగా మెదక్ జిల్లాలో అన్ని చెరువులు నిండుకుండని తలపిస్తున్నాయని వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం భారీ వర్షాలు వరదల కారణంగా కలెక్టర్ చెరువుల పరిస్థితిపై మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 2632 చెరువులు భారీ వర్షాల కారణంగా వరద నీటితో పూర్తిగా నిండిపోయి నిండుకుండ లాగా ఉన్నాయన్నారు.26 చెరువులు కోతకు గురై నాయని ఇతర చెరువులు తూములు హెడ్ వాల్వ్ దెబ్బతినే ప్రమాదాలు కనబడుతున్నాయన్నారు.వినాయక నిమజ్జన భక్తులు నిమజ్జన సమయంలో తప్పనిసరిగా పోలీస్ రెవెన్యూ మున్సిపాలిటీ పంచాయితీ అధికారుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని కలెక్టర్ సూచించారు.

## భారీ వర్షాలకు అతలాకుతలమైన మెతుకు సీమను పరామర్శించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి.

**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 29:-**

మెదక్,కామారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల కు ప్రజలు ఇబ్బంది పడటం వలన సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ శుక్రవారం నాడు పర్యటించారు.హవేలీఘనపూర్ మండలం పోచమ్మరల్ బూరుగుపల్లి గాజిరెడ్డిపల్లి వాడి రాజపేట తదితర ముంపుకు గురైన గ్రామాల ను పరిశీలించారు సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మెదక్ కేవల్ కిషన్ భవనంలో విలేఖరితో మాట్లాడుతూ ముంపుకు గురైన ప్రాంతాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముందస్తు చర్యలో భాగంగా అధికారులు పట్టించకపోవడం పట్ల మెదక్ జిల్లాకు తీరని నష్టం జరిగిందని అన్నారు.భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న అధికారులు స్పందించకపోవడం వరదల్లో చిక్కుకొని ప్రాణాలు పోయినా అధికార పార్టీకి చెందిన



నాయకులు కూడా ప్రజలకు ఎలాంటి సాయం అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ముంపుకు గురైన గ్రామాల ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని లేకుంటే వారి కోసం రోడ్డుకి ఉద్యమం చేపట్టి అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి అడివయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి నరసమ్మ కామారెడ్డి జిల్లా కార్యదర్శి శేఖర్ ,సీపిఎం కార్యవర్గ సభ్యులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సరస్వతి హర్షవర్ధన్ భవాని ల ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజ



**- మహా సేన యూత్ ఆధ్వర్యంలో గణపతి మంటపం లో వినాయక విగ్రహం ఏర్పాటు**

**- వినాయక నవరాత్రుల కు మహా సేన యూత్ భారీ ఏర్పాట్లు**

**తూప్రాన్, వెలుతురు ఆగస్టు 29:**

మహాసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం సాయంత్రం తూప్రాన్ లోని శివ శివాని ఫంక్షన్ హాల్లో గణపతి పూజా కార్యక్రమం విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, సరస్వతి దంపతులు, హర్షవర్ధన్, భవాని, అనీష్ వర్ధన్ లు ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసి, గణనాథుని కృపాకటాక్షాలు అందుకున్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, లయన్ గరిగే నర్సింగ్ రావు, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ శ్రీరాం నాగరాజు గుప్త, లయన్ నేతి సాగర్ గుప్త, లయన్ డాక్టర్ శేఖర్ బాబు, తాటి విశ్వం, జి.మాధవరెడ్డి, ఉప్పల రాములు గుప్త , చంద్రకాంత్ గుప్త, మోతుకు ప్రవీణ్ కుమార్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మహాసేన యూత్ నాయకులు కరణం వినయ్, మామిండ్ల యశ్వంత్, జంగం శ్రీహరి, కొత్వాల్ వేణు, వికాస్ శర్మ, ఏర్పుల గణపతి, చంద ఉదయ్ కిరణ్, సిల్వరి సాయితేజ, ఉడుత శ్రవణ్, చింతల రాహుల్, వంశీతో పాటు పలువురు భక్తులు హాజరై "గణపతి బప్పా మోరియా" నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.

## కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీ ల అభివృద్ధి


**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**

**తిమ్మాపూర్ వెలుతురు ఆగస్టు 29:**

కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మహాత్మా నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ లకు నిధులు కేటాయించలడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ లల్లో నిధులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, గ్రామాల్లో రోడ్ల నిర్మాణంతో పాటుగా ఇండ్ల నిర్మాణం లో కూడా నిధులు కేటాయించేది ప్రధాని నరేంద్ర మోదీ నేత్రుత్వం లోని కేంద్రప్రభుత్వమే నని తెలిపారు.తిమ్మాపూర్ మండలం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.అధికార వ్యవస్థ నిర్వీర్యం అయిందని అన్నారు.రైతులకు యూరియా అందించడం లో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ప్రొద్దంతా వరుసలో నిలబడ్డాగానీ ఒక్కరికి రెండు కంటే యూరియా అందివ్వలేనందుకు కాంగ్రెస్ నాయకులు



సిగ్గుపడాలని ఆరోపించారు.పాఠశాల ల్లో సంఖ్య ను పెంచే ఉద్దేశ్యతో మండలంలోని 11 జడ్పి పాఠశాలల్లో ఎస్సీస్సి చదువుతున్న 678 మంది విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మండల శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. సెప్టెంబర్ 3 న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి తప్పనిసరిగా ఆపేక్షితులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ప్రభారీ నరహరి లక్ష్మారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ ఎంపిటీసి ఎడ్ల జోగిరెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,తమ్మనవేణి ఉపాధ్యక్షులు రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య యాదవ్,పడాల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి,దుర్సెట్టి అజయ్, ప్రేంచంద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ..

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 29:**

కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోనివిజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజ్ఞాన రాజా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు



కన్నుల పండుగగా నిర్వహించడానికి తగిన కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమస్త భక్తులకు కనువిందు చేసే విధంగా వినాయక మంటప నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , అలాగే నవరాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. శుక్రవారం కుంకుమ పూజ , శనివారం రోజున మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం , సోమవారం రోజున హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ వినాయకుని ఆశీస్సులు పొందగలరని నిర్వాహకులు కోరారు.

## తీవ్ర ఉక్కంఠం మధ్య దేవపూర్ సిమెంట్ కార్మిక సంఘాల ఎన్నికలు

**- అభ్యర్థుల్లో టెన్షన్...టెన్షన్...**

**- మంచిర్యాల ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు ఘనవిజయం.**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్, అదానీ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో యూనియన్ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో ఐదు కార్మిక సంఘాలు పోటీ లో ఉండగా ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే పోలింగ్ లో 257 మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు, తర్వాత మెజార్టీ సాధించిన అభ్యర్థి గెలుపును ఎన్నికల రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటిస్తారు. కంపనీ ఎన్నికల్లో ఐదు రిజిష్టర్ సంఘాలు పోటీలో ఉన్నప్పటికీ లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ అభ్యర్థిగా పుస్కూరి విక్రమ్ రావు (ఎన్నికల గుర్తు పులి). ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ నుండి



కొక్కిరాల సత్యపాల్ రావు (ఎన్నికల గుర్తు తరాజు) వర్కర్స్ యూనియన్ కార్మిక సంఘం లు బరిలో ఉండగా ఈ ఇద్దరి మధ్య తీవ్రమైన పోటీ ఉందని కార్మికుల అభిప్రాయం. అదానీ దేవాపూర్ సిమెంట్ కంపనీ పోటీలో ఐదు యూనియన్ లు రెండు సంఘాల మద్యే తీవ్రపోటి ఉదయం 7 నుండి 3 వరకు ఎన్నికలు ఓటు వేయనున్న 257 మంది కార్మికులు అనంతరం ఓట్ల లెక్కింపు - ఎవరిని విజయం వర్ధించెను కట్టుదిట్టమైన పోలీస్ బారి బందోబస్తు నడుమ పోలింగ్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఈ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఎన్నికల బరిలో ఉన్న రెండు ప్రధా నసంఘాలు అభ్యర్థులు నువ్వా, నేనా... అనే రీతిలో ప్రచారాలు, కార్మికుల మద్దతు కూడగట్టడాలు, బెదిరింపుల ధోరణులు, క్యాంపులు, విందులు, విహారయాత్రలు, సభలు, సమావేశాలు, ఓట్లు రాల్చుకునేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేశారు. ఒకరి పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసుకున్నారు. ఈ రోజు జరిగే ఓటింగ్ లో తమ విలువైన ఓటు తో ఎవరికి విజయం అందిస్తారో... అనే టెన్షన్... లో అభ్యర్థులు ఉన్నారు.

## పిడుగుపాటుకు గురైన రాజమల్లును పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ వంశీ



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్వాయి పేట గ్రామానికి చెందిన దుర్గం రాజమల్లును శుక్రవారం పరామర్శించారు. పిడుగుపాటు కారణంగా గాయపడిన ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు అధికారులను ఆదేశించారు. కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరి సంపత్, దుర్గం వెంకటస్వామి, బోయిని నగేష్ దొర, దైయిత ప్రకాష్, గుర్రం సమ్మయ్య, పటేల్ బన్సీ నాయక్, పడాల మహేష్, కొండు వెంకటేష్, రాళ్ల బండి రామచంద్రు, పోలవేన రాజబాబు, రాళ్ల బండి వెంకటేష్, ఐటి పాముల రాజేష్ తదితరులు రాజమల్లును పరామర్శించారు.

## గణేష్ నిమజ్జనం గణపతి బొప్పా మోరియా



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**



బెల్లంపల్లి ఏ సీ పీ ఆఫీసులో గల మూడు రోజుల క్రితం గణనాథుని ప్రతిష్ఠించి మూడు రోజులు పూజలు అందుకున్న గణనాథుడు శుక్రవారం రోజున నిమజ్జనానికి బయలుదేరాడు. బెల్లంపల్లి అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆఫీసులో గల గణేష్ నిమజ్జనాన్ని పలువురు కానిస్టేబుళ్లు భాజా భజేంద్రాలను నిమజ్జనాని కొనసాగించి పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జనం కార్యక్రమంలో అడివెల్లి వాణి, అడివెల్లి సాయి చరణ్, దూంద్రా సురేష్, దూంద్రా అరుణ, జంబోరావు, గణేష్ తదితరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు

## గిరిజన నిరుద్యోగ యువత కొరకు ఉచిత శిక్షణ

**- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**

గ్రామీణ ప్రాంతాల గిరిజన నిరుద్యోగ యువత కొరకు స్వామి రామానంద తీర్ధ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో డి. డి. యు.- జి. కె. వై. క్రింద ఉచిత శిక్షణ, హాస్టల్ వసతి తో ఉద్యోగ ఇంటర్వ్యూను నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ) కొరకు బి. కాం. ఉత్తీర్ణులై ఉండాలని, కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కొరకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీసింగ్ కొరకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్, సర్వీస్ కొరకు 10వ తరగతి/ ఐ. టి. ఐ. ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 15- 30 సంవత్సరాల మధ్య ఉండాలని, అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారై ఉండాలని తెలిపారు. అభ్యర్థులకు 105 రోజుల పాటు ఆయా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల గిరిజన అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ లోగా విద్యార్హతల ధ్రువపత్రాల నిజ ప్రతులతో పాటు ఒక జత నకలు ప్రతి, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## ఆరుట్లలో బలరామ జయంతి వేడుకలు

**- బలరామ దేవుడు జయంతి వేడుకలు రైతు దినోత్సవంగా ప్రకటించాలి**




**మంచాల వెలుతురు ఆగస్టు 29:**

మంచాల మండలం దేవుడు బలరామ జయంతి వేడుకల సందర్భంగా ఆరుట్ల గ్రామంలోని రైతువేదిక ముందు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో దేవుడు బలరామ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ రైతు నాయకుడు మదుసుదన్ రెడ్డి మాట్లాడుతూ నాగలిని ఆయుధంగా స్వీకరించిన దేవుడు బలరాముడు అన్నాడు అలాంటి దేవుడి చరిత్ర బయటకు తెచ్చి బలరామ దేవుడి జయంతి వేడుకలు ప్రభుత్వం రైతు దినోత్వంగా ప్రకటించాలని అన్నారు, ఈకార్యక్రమంలో రైతులు సుధాకర్ రెడ్డి అంతటి జంగయ్యగౌడ్ చింతపల్లి నరసింహారెడ్డి నెట్టు బీరప్ప దండు గోపాల్ రెడ్డి చెరుకు రామచంద్రి నూకం సుధాకర్ కోరె శ్రీను మార యాదయ్య పాండాల రాములు గౌడ్ చిందం శ్రీశైలం పాండు తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**

ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కన్నేపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి జ్వర బాధితులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సందర్శించి వంటశాల, సామాగ్రి నిలువ చేశారు ప్రదేశం, భోజనశాల, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ "మీ భవిష్యత్తు నిర్మాణం మీ చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి" అని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కలెక్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్, మండల విద్యాధికారి కృష్ణమూర్తి, పుల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎ. పి. ఎం. బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి

**పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**





ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 7 లక్షల నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకరమని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యలో వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ నుండి 5.50 లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటితో పాటు జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 179 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో 30 కోట్ల రూపాయల వరకు పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందని, డిసెంబర్ 31వ తేదీన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిడుగుపాటుకు గురై వైద్య సేవలు పొందుతున్న కోటపల్లి మండలానికి చెందిన రాజమల్లును పరామర్శించి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గడ్డం వెంకటస్వామి (కాకా) ట్రస్ట్ తరపున ఆసుపత్రికి కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల గ్రామాలలో వరద నీటి కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీటి కారణంగా నీట మునిగిన పంటల వివరాలు, సంబంధిత రైతుల వివరాలతో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలో అర్హులైన రైతుల వివరాలు మాత్రమే ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కార్యచరణ ప్రకారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు. వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జంటజలాశయాలకు
# పోటెత్తిన వరద

**- గేట్లు ఎత్తడంతో మూసీలోకి భారీగా వరదనీరు**

**- పలు మార్గాల్లో రాకపోకలు నిలిపివేత**



**హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**

తెలంగాణ రాష్ట్రంలో.. కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్ 8 గేట్లు– ఎత్తి 4100 క్యూసెక్కుల నీటిని, హిమాయత్ సాగర్ 3 గేట్లు– ఎత్తి 2300 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేసినట్లు– అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో బాపుఘాట్, అత్తాపూర్, పురానాపూల్, చాదర్ఘాట్, మూసారంబాగ్ వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. జంట జలాశయాల గేట్లు– ఎత్తడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డుపై భారీగా వరద నీరు చేరింది. దీంతో రోడ్డును అధికారులు మూసివేశారు. జియాగూడ పురానాపూల్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో పురానాపూల్ నుంచి హైకోర్టుకు వెళ్లే వాహనాలను కార్వాన్ నుంచి దారి మళ్లించారు. కాగా, మూసారాంబాగ్ బ్రిడ్జిపై కూడా.. మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జిని మూసివేశారు. వరద ధాటికి బ్రిడ్జ్ పిల్లర్లు పూర్తిగా డ్యామేజ్ అయినట్లు– అధికారులు తెలుపుతున్నారు. అంబర్‌పేట్, దిల్‌షుక్‌నగర్ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మంచిరేవుల వద్ద కూడా మూసీ ఉధృతితో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసి వేశారు. దీంతో ఈ ప్రాంతంలో వహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# ర్యాష్ డ్రైవింగ్‌తో ఇద్దరి మృతి

**- కేసులో టీవీ నటుడు లోబోకు ఏడాది జైలు**




**జనగామ,ఆగస్ట్29( వెలుతురు):**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతితోపాటు– పలువురు గాయపడటానికి కారణమైన టీవీ నటుడు ఖయూమ్ అలియాస్ లోబోకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ జనగామ కోర్టు తీర్పునిచ్చింది. జనగామ జిల్లా రఘునాథపల్లి పోలీసుల కథనం ప్రకారం.. 2018 మే 21న ఓ టీవీ ఛానల్ తరఫున వీడియో చిత్రీకరణ కోసం లోబో బృందం రామప్ప, లక్నవరం, భద్రకాళి చెరువు, వేయిస్తంభాల ఆలయం తదితర ప్రాంతాల్లో పర్యటించింది. అనంతరం లోబో స్వయంగా కారు నడుపుతూ వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా.. రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొట్టారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఖిలాషాపురం గ్రామానికి చెందిన మేడె కుమార్, పెంబర్తి మణెమ్మలు తీవ్ర గాయాలతో మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. కారు కూడా బోల్తా పడటంతో లోబోతో పాటు– బృంద సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పట్లో రఘునాథపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరి మృతికి కారణమైన లోబోకు ఏడాది జైలు శిక్షతో పాటు– రూ.12,500 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చినట్లు– పోలీసులు వివరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అధునాతన దంత వైద్య సేవలు

**మల్కాజ్‌గిరి వెలుతురు ఆగస్టు 29:**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మల్కాజ్‌గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అధునాతన దంత వైద్య విభాగంలో ఒక ముఖ్యమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. కుడి వైపు రెట్రోమోలార్ ప్రాంతంలో ఉన్న పాపిలోమా ను లోకల్ అనస్థీషియా (LA) క్రింద డా. పి. వినోద్ శస్త్రచికిత్స ద్వారా తొలగించి, బయాప్సీ కోసం నమూనాను పంపించారు. జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి డా. సి. ఉమ గౌరి మాట్లాడుతూ ప్రజలు అధునాతన దంత వైద్య సేవలను మల్కాజ్‌గిరి పీహెచ్సీ లో ఉచితంగా వినియోగించుకోవాలి అని అన్నారు.



# స్థానిక సంస్థల ఓటరు తుది జాబితా స్పష్టంగా ఉండాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితా స్పష్టంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పంచాయతీ శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ముసాయిదా ఓటరు జాబితాపై అందిన అభ్యంతరాలను ఈ నెల 31 వ తేదీన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీన మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో వార్డు, గ్రామపంచాయతీలలో ఓటర్ల మార్పుపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 30వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు, దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, 31వ తేదీన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలలో గల 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు ఉన్నాయని, 1 లక్ష 85 వేల 643 మంది పురుషులు, 1 లక్ష 91 వేల 11 మంది మహిళలు, 15 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు ఫేజ్ 1లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాలు, ఫేజ్ 2లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముసాయిదా సిద్ధం చేయడం జరిగిందని, ఏదైనా పోలింగ్ కేంద్రం పరిధిలో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉన్నట్లయితే సహాయ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను, దరఖాస్తులను పరిశీలించి సెప్టెంబర్ 2వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా రూపకల్పనలో అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# సమస్యల వలయంలో గ్రామాలు, పట్టించుకోని అధికారులు

**- ప్రజాప్రతినిధులు లేకనే గ్రామాల్లో సమస్యలు**

**- వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు ని ర్వహించాలి వివిధపార్టీల నాయకుల డిమాండ్**

**మంచాల వెలుతురు ఆగస్టు 29:**

మంచాల మండలంలో ప్రతి నిధి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పోవటంతో గ్రామాలు సమస్యల వలయంలో ఉన్నాయి సర్పంచుల పదవి కాలం ముగియగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో గ్రామపంచాయితీలకు ప్రత్యేక అధికారులు నియమించింది గ్రామంలో ప్రజల నుండి ఎలాంటి సమస్యలు అన్న సమస్యలు పరిష్కరించే పూర్తి బాధ్యత గ్రామ ప్రత్యేక అధికారికి గ్రామకార్యదర్శికి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది, ప్రత్యేకఅధికారులను నియమించి నప్పట్టి నుండి గ్రామాల్లో అన్ని సమస్యలే గ్రామంలో సక్రమంగా విది లైట్లు లేవు అంత చీకటిమాయం కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న, పట్టించుకునేనాథుడే లేదు ఈ మధ్యకాలంలో త్రాగునీటి సమస్య కూడా ఉంటుంది ప్రజలకు వారివారి వార్డు ఏదైనా సమస్య ఉంటే అందరూ నేరుగా అధికారి దగ్గరకు వెళ్ళి చెప్పుకోలేరు అదేవార్డు మెంబర్ ఉంటే చెప్పుకుంటారు సర్పంచ్ ఉంటే సమస్య చెప్పుకుంటారు నిలదీసి తమ వార్డులో ఎలాంటి సమస్య ఉన్న పరిష్కారం చేసుకుంటారు అదేఅధికారిని నిలదీస్తే తరువాత,మాకు ఏదైనాపని ఉంటే చేయరు అని ప్రజలు అధికారులకు సమస్యలు చెప్పుకోలేక పోతున్నారు ప్రజా ప్రతినిదులు చేసే పని అధికారులు చేయలేరు ప్రజల నుండి ప్రభుత్వంపై ఏదైనా వ్యతిరేకత వస్తే అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేరు,అదే ప్రజాప్రతినిదులు ప్రజలకు నచ్చచెప్పి సమాధానం చెప్పుతారు గ్రామంలో ఏదైనా గొడవలు జరుగుతె ఎవ్వరికీ చెప్పుకోలేని అయోమ యంలో ప్రజలు అన్నారు అదే గ్రామానికి సర్పంచ్, ఉంటేధైర్యం, ప్రత్యేక అధికారులను నియమించిన తరువాత గ్రామాల్లో పాలన, ఇష్టరాజ్యంగా సాగుతుంది అందుకే గ్రామాలు సమస్యల వలయంలో ఉన్నాయి సమస్యల పరిష్కారానికి ఒకటేమార్గం మాగ్రామానికి సర్పంచ్ కావలి మా బస్తీకి వార్డు మెంబర్, కావాలని ప్రజలు కోరుతున్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని వివిధ రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు



ఆరుట్ల గ్రామంలోని వేంకటేశ్వర నగర్ కాలనిలో విది లైట్లు లేక చీకటి మయం



మంచాల మండలం లోని అన్ని గ్రామాల్లో సమస్యలు ఉన్నాయి అధికారులు అన్ని సమస్యలు పట్టించు కోవటంలేదు వెంటనే ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి అప్పుడే ప్రజల సమస్యలు తీరుతాయి

**- నూకం రాజు ముదిరాజ్**
బిజెపి మంచాల మండలం అధ్యక్షుడు



గ్రామాల్లో అర్హులైన పెద ప్రజలకు ఆరు గ్యారంటీ ల సంక్షేమ పథకాలు అమలు కావటం లేదు అధికారి పార్టీ నాయకులు చెప్పిన వాళ్ళకే అధికారులు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు గ్రామంలో ప్రజా ప్రతినిదులు ఉంటే అర్హులైన వారికి న్యాయం జరుగుతుంది

**- పున్నం రాము**
బి అర్ ఎస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు



ఆరుట్ల వేంకటేశ్వర నగర్ కాలని లో విది లైట్లు కాలిపోయి నెలలుగడుస్తున్నా విదిలైట్లు వేయటంలేదు కాల నిలో చీకటిగా ఉండటం తో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు సర్పంచ్ ఉన్నప్పుడు ఈసమస్య ఉంది అనగానే లైట్లు వేయించేవారు

**- కోళ్ళోజు జంగాచారి**
వేంకటేశ్వర నగర్ కాలని వాసి

# మానేరులో చిక్కుకున్న వ్యక్తి

**- ఓ తల్లి ఆందోళనతో రంగంలోకి దిగిన బృందం**

**- మొత్తం అయిదుగురిని కాపాడిని సహాయక సిబ్బంది**

**రాజన్నసిరిసిల్ల,ఆగస్ట్29( వెలుతురు):**



తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక తల్లి ఆందోళన గుర్తించిన రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. వరదల్లో చిక్కుకున్న తన కుమారుడు జంగం స్వామి కోసం తల్లి లక్ష్మి 30 గంటల పాటు ఎదురుచూసింది. పనుల నిమిత్తం బయటకు వెళ్లిన స్వామి భారీ వర్షాల కారణంగా సుడిగుండం వరద నీటిలో చిక్కుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆ తల్లిగుండె.. ఒక్కసారిగా బద్దలైంది. తన కొడుకు తిరిగి వస్తాడో.. రాడో.. అన్న భయంతో ఆవేదన చెందింది. అధికారుల కాళ్ల మీద పడుతూ.. తన కొడుకుని రక్షించాలని వేడుకుంది. అయితే.. స్వామితో పాటు మరో నలుగురు వ్యక్తులు మానేరులో చిక్కుకుపోయారు. దీంతో వారిని రక్షించడానికి రెస్క్యూ బృందం ఎంత ప్రయత్నం చేసిన ప్రతికూల వాతావరణం కారణంగా ప్రయత్నాలు విఫలమయ్యాయి. చూస్తుండగానే.. 30 గంటలు గడిచిపోయాయి. వారు మానేరుపైనే ఉన్నారు. వారు తిరిగి వస్తారా.. అనే సందేహం అందరిలో మొదలయ్యింది. దీంతో ఇదంతా చూస్తున్న తల్లి ఆవేదన కోపం రూపంలో బయటకు వచ్చింది. నాయకులు తన కొడుకును రక్షించలేకపోతే వారు నాయకులుగా ఉండి ఎందుకని మండిపడ్డింది. తన కుమారుడిని రక్షించడానికి మళ్లీ ప్రయత్నించాలని ఆమె అధికారులను కోరింది. దీంతో రెస్క్యూ బృందం కొన్ని గంటలు శ్రమించి.. స్వామితో పాటు– మానేరులో చిక్కుకపోయిన వారిని రక్షించింది. దీంతో ఆ తల్లి 30 గంటల నిరీక్షణకు తెరపడింది. కొడుకు తిరిగి రావడంతో.. తల్లి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇద్దరు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. తనను రక్షించిన రెస్క్యూ బృందంకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇది రెండవ జీవితామని స్వామి పేర్కొన్నారు.

## సిఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

**- పదిలక్షల చెక్కు విరాళంగా అందచేత**

**హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**

టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు– సమాచారం.తెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో –టె–ండ్ సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిధా చేశాడు. ఈ క్రమంలోనే ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' అనౌన్స్ చేసి టాక్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ గా మారాడు. స్పిరిట్ విషయానికి వస్తే.. ఇప్పటికే, ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ చేసుకుంది. త్వరలో షూటింగ్ షురూ కానుంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలు చకచకా జరుగుతున్నాయి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రభాస్ ఫ్యాన్స్. త్వరలోనే షూటింగ్ అప్డేట్ వచ్చే అవకాశం ఉంది.

## 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

ఉంటాయని, కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తాను తీసుకోగలను అని తెలిపారు. సినిమా వలనే తాను ఇంత మందికి చేరువయ్యాను అని పవన్ స్పష్టం చేశారు. విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో రోజు జనసైనికులు, వీర మహిళలతో పవన్ సమావేశం అయ్యారు.జనసైనికులు, వీర మహిళల సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 'గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. నేను మాటలు పోగేసుకుంటున్నాను. చూడటానికి నేను మీకు దూరంగా ఉన్నా. జనసేన పార్టీలో భావజాలం మన అందరినీ దగ్గర చేసింది. మొదట్లో ఉద్దానం సమస్య నాకు తెలియదు. కొంతమంది నా దృష్టికి తీసుకొచ్చారు. ఉద్దానం లాంటి సమస్య పరిష్కారం కావాలి అంటే సోషియో పొలిటికల్ కమిట్‌మెంట్ కావాలి. నా దృష్టికి ఏదైనా సమస్య వస్తే దాన్ని లాజికల్ ఎండ్ వరకు తీసుకెళ్తా. ఉద్దానం సమస్య పైనా అలాగే పని చేశాం' అని చెప్పారు. సినిమా వలనే నేను ఇంత మందికి చేరువయ్యాను. నేను ఎవరినీ కలవను అని అనుకుంటారు.. అది ఫిజికల్లీ ఇంపాసిబుల్. పార్టీ పెట్టిన కొత్తలో జనం తాకిడి.. ఓ సినిమా ఫంక్షన్ మాదిరి ఉండేది. నా భావాలేంటి, వీళ్లు ఇలా మీద పడిపోతున్నారేంటి అనుకునేవాడిని. జనం మీద పడడం నాకు పెద్ద అడ్డంకిగా మారింది. అన్నా మీకోసం కోసుకున్నాం, రక్తం చిందించాం అంటే అది మీ పర్సనల్. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను. భగవంతుడు నాకు కష్టాలు ఎలా ఉంటాయో చూపించాడు. 2019లో చాలా అవమానకరమైన ఓటమి చెందాను. ఏ పని ఎందుకు చేస్తానో నా కారణాలు నాకు ఉంటాయి. కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తీసుకోగలను' అని పవన్ కళ్యాణ్ తెలిపారు. నా 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను, కమ్యూనిజం చదివాను. 2019లో ఓడిపోయినప్పుడు అందరూ నవ్వుతారని నాకు తెలుసు. ఓడిపోయాక మిగతా వారిని ట్రాక్లో పెట్టడానికి చాలా కష్టపడ్డాను. అవమానాలు పడేవాడు, ఆశలు గుండె నిండా నింపుకున్నవాడు ముందుకు వెళ్లలేడు. ఆశయాలు గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారు. 2019 ముందు నాదెండ్ల మనోహర్ మాజీ స్పీకర్, జనసేన పీఏసీ చైర్మన్ మాత్రమే. కానీ ఇప్పుడు మంత్రి అయ్యారు, ఆ స్థాయికి మనం ఎదిగాం. జనసేన ఆడవాళ్లు పేరంటాలకు వచ్చేవారు కాదు, పోరాటాల కోసం ముందుకు వెళ్లేవారు. వీర మహిళలకు కత్తి స్వామి నేర్పించాలని అనిపిస్తుంది. ఒక్కోసారి క్లాసులు పెడదామని కూడా అనిపించింది' అని జనసేనాని పవన్ చెప్పుకొచ్చారు. ఉదయం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన ముఖ్య కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. మధ్యాహ్నం జనసైనికులు, వీరమహిళలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులతో భేటీ– అయ్యారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, కూటమి సహకారం వంటి అంశాలపై చర్చించి.. వారి వద్ద నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

## cinema

## నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల




టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. 66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఈ ఫీల్డ్‌లో కొత్తగా ట్రై చేయాలంటే నేనే' అంటూ నాగార్జున డైలాగ్ ఆకట్టుకుంటోంది. నాగ్ బర్త్ డే సందర్భంగా అయనకు సినీ రాజకీయ ప్రముఖులు,అభిమానులు విషెస్ తెలిపారు.

## జాన్వీ మూవీ సన్నీ సంస్కార్ కీ తులసి కుమారి

జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ జంటగా నటిస్తున్న చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'. జాన్వీ లేటెస్ట్ చిత్రమిది. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో శశాంక్ ఖైతాన్ తెరకెక్కిస్తున్నారు. దసర కానుకగా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు- టీజర్ ఆధారంగా అర్థమవుతోంది.




## డ్యూడ్ మూవీ నుంచి సాంగ్ విడుదల




'లవ్‌టు-డే'తో తెలుగు ప్రేక్షకులనూ ఆకట్టుకున్న తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'డ్యూడ్'. టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండడం విశేషం. మమితా బైజు హీరోయిన్. కీర్తిస్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపావళికి సినిమాని విడుదల చేయనున్నారు. ప్రచారంలో భాగంగా తొలి పాటను రిలీజ్ చేశారు. సానపాటి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం అందించారు. స్వీయ సంగీత దర్శకత్వంలో సాయి అభ్యంకర్ పాడారు.



## శివాజీ మూవీలో అందుకే విలన్‌గా నటించలేదు - సత్యరాజ్

తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం శివాజీ. కమర్శియల్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విలన్‌గా సుమన్ నటించాడు. అయితే ఈ సినిమాలో విలన్ పాత్రకి మొదటగా సత్యరాజ్‌ని అనుకున్న విషయం తెలిసిందే. కానీ అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ నుంచి సత్యరాజ్ తప్పుకున్నాడు. దీంతో మీడియాలో రజనీకి, సత్యరాజ్‌కి గొడవ అయ్యిందని అందుకే ఈ సినిమా చేయడానికి సత్య రాజ్ ఒప్పుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే దాదాపు 18 ఏండ్ల తర్వాత ఈ వివాదంపై తాజాగా స్పందించాడు నటుడు సత్యరాజ్. తాను శివాజీ సినిమా ఎందుకు చేయలేదు అనే కారణాన్ని వెల్లడించాడు. శివాజీ సినిమా నేను ఒప్పుకోకపోవడానికి బలమైన కారణముంది. నా కెరీర్ అప్పుడప్పుడే మొదలైంది. అప్పుడే హీరోగా నటించడం గుర్తింపు రావడం జరుగుతుంది. ఆ సమయంలో శంకర్ నా దగ్గరికి వచ్చి విలన్ రోల్ ఆఫర్ చేశాడు. నేను అప్పుడు విలన్‌గా అంగీకరించి ఉంటే తర్వాత నాకు అన్ని విలన్ పాత్రలే దొరికేవి. అందుకే శంకర్ ఇచ్చిన ఆఫర్‌ని రిజెక్ట్ చేశాను. అయితే నేను రిజెక్ట్ చేసిన అనంతరం మీడియాలో చాలా రూమర్లు వచ్చాయి. కానీ అవేవి నిజం కాదు. అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు. దాదాపు 38 ఏళ్ల తర్వాత రజనీ, సత్యరాజ్ కలిసి 'కూలీ' సినిమాలో నటించారు. ఈ సినిమాకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది.




## అభిమాని పట్ల చిరు ఆప్యాయత

### ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ




మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అయితే రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు- తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయబద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా, తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు - నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు-, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు- సమాచారం.



## అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.





Akhanda 2 brings back the blockbuster combination of 'God of Masses' Nandamuri Balakrishna and director Boyapati Sreenu, a duo celebrated for redefining mass action entertainers and creating some of the most iconic moments in Telugu cinema.

Ever since its announcement, the film has stood as one of the most anticipated projects in Indian cinema, with the teaser creating a sensation across languages and amplifying expectations to a whole new level.

For a film of this scale, the re-recording, VFX, and the entire post-production process demands meticulous attention, and therefore require additional time to present the film at its absolute best considering the weight of expectations Akhanda 2 carries following the blockbuster success of the first part.

The team is really excited about this project and is working tirelessly, round the clock, to deliver Akhanda 2 on a truly unprecedented scale, with uncompromised quality, breathtaking visuals, and the ultimate theatrical impact. In light of this, we have decided to move the release to a later date that will be announced soon, instead of the originally scheduled September 25th.

We are fully committed to exceeding all the expectations and giving audiences a theatrical experience worth the wait.

Akhanda 2 Will Not Just Be A Film, It Will Be A Festival Of Cinema.

AKHANDA 2

## బాక్సాఫీస్ వద్ద 'మహావతార్ నరసింహ' ప్రభంజనం...


# రూ. 300 కోట్లు దాటిన వసూళ్లు!

భారతీయ సినిమా చరిత్రలో యానిమేషన్ చిత్రాలు భారీ విజయాలు సాధించడం చాలా అరుదు. కానీ, ఆ అంచనాలను తలకిందులు చేస్తూ 'మహావతార్ నరసింహ' అనే యానిమేషన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. కేవలం రూ. 40 కోట్ల బడ్జెట్‌తో, ఎటువంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ సినిమా ఐదు వారాలు పూర్తయ్యేసరికి ప్రపంచవ్యాప్తంగా రూ. 310 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

అశ్విన్ కుమార్ అనే కొత్త దర్శకుడు రూపొందించిన ఈ చిత్రం గురువారంతో 35 రోజుల ప్రదర్శన పూర్తి చేసుకుంది. ఇప్పటివరకు భారతదేశంలోనే రూ. 238.25 కోట్ల నెట్ (రూ. 282.50 కోట్ల గ్రాస్) వసూలు చేసింది. 'వార్ 2', 'కూలీ' వంటి పెద్ద సినిమాలు థియేటర్లలో ఉన్నప్పటికీ, ఐదో వారంలో కూడా ఈ చిత్రం ఏకంగా రూ. 18.50 కోట్లకు పైగా సంపాదించడం విశేషం. విదేశాల్లో, ముఖ్యంగా ప్రవాస భారతీయులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 3 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ అద్భుతమైన ప్రదర్శనతో భారతీయ యానిమేషన్ చిత్రాల్లో ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ఇంతకుముందు రజినీకాంత్ నటించిన 'కొచ్చాడియాన్' చిత్రం రూ. 30 కోట్ల వసూళ్లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, 'మహావతార్ నరసింహ' ఆ రికార్డును భారీ తేడాతో అధిగమించింది.

భారీ సినిమాలను దాటేసిన యానిమేషన్ చిత్రం

ఈ సినిమా కేవలం యానిమేషన్ చిత్రాల రికార్డులనే కాకుండా కొన్ని భారీ బడ్జెట్ లైవ్-యాక్షన్ చిత్రాల లైఫ్‌టైమ్ కలెక్షన్లను




కూడా దాటివేయడం గమనార్హం. 'సూర్యవంశీ' (రూ. 300 కోట్లు), 'ది కేరళ స్టోరీ' (రూ. 304 కోట్లు) వంటి విజయవంతమైన బాలీవుడ్ చిత్రాల వసూళ్లను సైతం ఈ యానిమేషన్ చిత్రం అధిగమించింది. భారత్‌లో డిస్నీ, సోనీ, మార్వెల్ వంటి దిగ్గజ సంస్థల యానిమేషన్ చిత్రాల కంటే కూడా అత్యధిక వసూళ్లు సాధించింది. ఉదాహరణకు, 'స్పైడర్ మ్యాన్: అక్రాస్ ది స్పైడర్ వెర్స్' చిత్రం ఇక్కడ రూ. 56 కోట్లు మాత్రమే వసూలు చేసింది. విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా ఏడు భాగాలుగా రానున్న 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో ఇది మొదటి భాగం. విష్ణుమూర్తి నరసింహావతారం, ప్రహ్లాదుడి కథ ఆధారంగా హొంబళే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ముఖ్యంగా పిల్లలు, కుటుంబ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో ఈ సినిమా అనూహ్య విజయం సాధించింది. ఈ విజయంతో ఈ సిరీస్‌లో రాబోయే చిత్రాలపై అంచనాలు భారీగా పెరిగాయి.

# పిన్నెల్లి సోదరులకు హైకోర్టు షాక్

**- ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ**




**అమరావతి,ఆగస్ట్29( వెలుతురు):**
పిన్నెల్లి సోదరులకు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.బెయిల్ విషయంలో ఊరట దక్కలేదు. టీడీపీ నేతల జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. మాచర్లకు సమీపంలో జరిగిన జంట హత్యల కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వెంకటరామిరెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం.. కొట్టివేసింది. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పరారీలో ఉన్నాడు. తెదేపా నేతల జంట హత్యల కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వారిద్దరూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. వారి పిటిషన్‌ను కొట్టివేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెదేపా నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్షి, మృతుల బంధువు తోట ఆంజనేయులు ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేశారు. ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట వెంకట్రామయ్య, ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పేర్కొన్నారు. జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల పాత్ర ఉందని, అందుకు ఆధారాలున్నాయని పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21న హైకోర్టులో వాదనలు వినిపించారు. హత్య వెనుక పిటిషనర్ల కుట్ర, ప్రోద్బలం ఉన్నాయి. నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారు. హత్యలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్‌లో మాట్లాడుతుంటారు. ఇందుకు సాంకేతిక, ఫోన్‌కాల్ రికార్డు ఆధారాలున్నాయి. ఆగస్టు 21న జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు ప్రకటించారు. తాజాగా పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# మూసీనదికి పెరిగిన వరద

**- మంచిరేవ్ల వద్ద బ్రిడ్జిపై నుంచి ప్రవాహం**

**- ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేత**



**హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**
ఎగువ నుంచి జంట జలాశయాలకు భారీగా వరద వస్తున్నది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు పూర్తిస్థాయిలో నిండటంతో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ 8 గేట్లు ఎత్తారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ.. నార్సింగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేసారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. అప్రమత్తమైన అధికారులు నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు. సర్వీస్ రోడ్డు ఎంట్రీ–, ఎగ్జిట్‌ను మూసివేడంతో మంచిరేవుల–నార్సింగి మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని అధికారులు సూచించారు. ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 900 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ఎనిమిది గేట్లు– ఎత్తి 4,096 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు. ప్రస్తుతం 1789.45 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా హిమాయత్‌సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో 3 గేట్లు– ఎత్తి 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు. కాగా, ప్రస్తుతం 1762 అడుగులు నీటిమట్టం ఉన్నది.

## తహసిల్దార్ బండి నాగేశ్వర్ రావు ఇంటిపై ఎసిబి దాడి

**- సోదాల్లో భారీగా నడదు, నగలు పట్టుబడినట్లు సమాచారం**



**వరంగల్,ఆగస్ట్29( వెలుతురు):**
వరంగల్ జిల్లా ఖిలావరంగల్ తహసిల్దార్ బండి నాగేశ్వర్ రావు ఇంటిపై అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు దాడులు చేశారు. హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని ఆయన ఇంటిపై వరంగల్ ఏసీబీ అధికారులు ఉదయం నుంచి సోదాలు చేపట్టారు. తహసిల్దార్ నాగేశ్వరరావు సొంత జిల్లా ఖమ్మంలో సైతం ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. బండి నాగేశ్వర్ రావు గతంలో ధర్మసాగర్, కాజీపేట, హసన్ పర్తి మండలాల్లో తహసిల్దారుగా పనిచేశారు. ఆ సమయంలో ఆయనపై ఆరోపణలు వచ్చినట్లు– తెలిసింది. ఈ నేపథ్యంలో ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టినట్లు తెలిసింది. సోదాల్లో భారీగా నగలు పట్టుబడినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి

**- ఎన్నికకు దూరంగా ఉండాలనేయోచనలో పార్టీ?**




**హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**
ఉప రా ష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్‌డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రా నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరఫున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరఫున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ– చే యగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీ–వల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు– తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఆ తన సన్నిహితులు వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.

# కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

**- 1నుంచి ఆందోలన చేస్తామన్న రేషన్ డీలర్లు**

**హైదరాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**
రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు– గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు–, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ స్లపై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరకు సెప్టెంబర్ నాల్గొవ తేదీన రాష్ట్రంలోని రేషన్ డీలర్లతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు, కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగరి నాగరాజు, మల్లికార్జున్ గౌడ్, వైకుంఠం, అజిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం వద్ద పోటెత్తిన గోదావరి

**- పుష్కర ఘాట్లపై నుంచి వరద ప్రవాహం**

**పెద్దపల్లి,ఆగస్ట్29( వెలుతురు):**
భారీ వర్షాలకు మరోసారి గోదావరిలోకి వరద పోటెత్తింది. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇక్కడ వరద మొదటి ప్రమాదకర హెచ్చరిక స్థాయిని దాటింది. కాళేశ్వరంలో జ్ఞాన సరస్వతి, పుష్కర ఘాట్ల మెట్ల పైనుంచి వరద ప్రవహిస్తోంది. గోదావరి పరివాహక సమీప గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. మహదేవపూర్ మండలంలో పంట భూముల్లోకి నీరు చేరింది. అన్నారం, చంద్రుపల్లి, నాగేపల్లి, మద్దులపల్లి, పలుగుల, బలిజాపూర్ గోదావరి పరివాహక ప్రాంతాల్లోని వాగులు ఉప్పొంగడంతో వందల ఎకరాల పత్తి పంట నీట మునిగింది. రెండోసారి పత్తి పంటనష్టంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి 9,71,880 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో 85 గేట్లు– ఎత్తి 9,71,880 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

## జిల్లాలో వరదల్లో కృషి చేసిన సహాయక బృందాలు

**- 775 మందిని కాపాడిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్‌లు**

**నిజామాబాద్,ఆగస్ట్29( వెలుతురు):**
భారీ వర్షాలతో పలుచోట్ల చిక్కుకు పోయిన వారిని రెండు ఎన్డీఆర్ఎఫ్, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. జిల్లాలో 14 ఆపరేషన్లు నిర్వహించి 775 మందిని కాపాడాయి. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇప్పకాయల వినయ్‌కుమార్(28) ఇంటి గోడ కూలి మృతిచెందారు. అతను గుండారంపల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. తన ఇంట్లోకి నీళ్లు రావడంతో.. రంధ్రం చేస్తుండగా గోడకూలి పైన పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. బీబీపేట జనగామ గ్రామానికి చెందిన కప్పెర రాజిరెడ్డి(60) బుధవారం సాయంత్రం ఎడ్లకట్టవాగులో గల్లంతయ్యారు. గురువారం ఆయన మృతదేహాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ బృందం వెలికితీశారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలోని ఎడ్లకట్ట వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యారు. ఇదే వాగులో కారులో వెళ్తున్న తండ్రీకొడుకులు వరదలో చిక్కుకున్నారు. వారిని కాపాడటానికి ప్రయత్నిస్తుండగా మధ్యలోనే కొట్టుకుపోయారు. కొద్దిదూరం వెళ్లాక చెట్టును పట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. జిల్లావ్యాప్తంగా 50కి పైగా పశువులు మృత్యువాతపడ్డాయి. కుండపోత వర్షాలతో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయి. శ్రీరామసాగర్, స్వర్ణ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వరద నీరు దిగువకు వదలటంతో నిర్మల్ పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ, ఇందిరానగర్, బోయవాడ, నటరాజ్‌నగర్, భాగ్యనగర్, ప్రియదర్శినీ నగర్, శాంతినగర్ కాలనీల్లోకి భారీగా వరద వచ్చి చేరింది. ప్రధాన వాణిజ్య ప్రాంతమైన శివాజీచౌక్‌లో భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు.

# జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

**- పోలీసుల చొరవతో మెల్లగా కదిలిన వాహనాలు**

**- కిలోమీటర్ల మేర నిలిచి పోయిన వేలాది వాహనాలు**



**కామారెడ్డి,ఆగస్ట్29( వెలుతురు):**
భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని 44వ నంబరు జాతీయ రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్ శుక్రవారం కూడా కొనసాగింది. పోలీసులు రంగంలోకి దిగి వాహనాలు మెల్లగా కదిలేలా చర్యలు చేపట్టారు. రోడ్డు కోతకు గురికావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు గంటకు పైగా ఈ పరిస్థితి నెలకొంది. సదాశివనగర్ మండలం నుంచి భిక్కనూర్ టోల్‌గేట్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు టెక్రియాల్, సారంపల్లి వద్ద బ్రిడ్జి కోతకు గురైంది. మరోచోట రోడ్డు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే బుధవారం నుంచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గురువారం రాత్రి కూడా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పరిస్థితిని ఎస్పీ రాజేశ్ చంద్ర పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్వరగా రహదారులకు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాను భారీ వర్షం కకావికలం చేసింది. దీనినుంచ ఇప్పట్లో తేరుకునేలా లేదు. కామారెడ్డి పట్టణంతోపాటు రాజంపేట, భిక్కనూరు, దోమకొండ మండలాల్లో జనజీవనం స్తంభించింది. రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో 24 గంటల్లో అత్యధికంగా 44 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మరికొన్ని మండలాల్లో 20 సెం.మీ. మేర వర్షం కురిసింది. కామారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు అలుగు ఉధృతంగా ప్రవహించడంతో హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలోని పైవంతెన మీది నుంచి నీరు ప్రవహించింది. సిరిసిల్ల మార్గంతోపాటు– నిజాంసాగర్ మార్గంలోనూ రోడ్లు ధ్వంసమవడంతో పట్టణానికి మూడు వైపులా రాకపోకలకు ఆటంకం కలిగింది. పెద్దచెరువు అలుగుతో కిందనున్న జీఆర్ కాలనీలో ఇళ్లలోకి నీళ్లు చేరాయి. పదుల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. భిక్కనూరు– తలమడ్ల స్టేషన్ల మధ్యలో రామేశ్వరపల్లి గ్రామశివారులో వరద ఉధృతికి రైల్వేకట్ట తెగింది. రైల్వేట్రాక్ కింద కంకర, మట్టి కొట్టుకుపోయాయి. దీంతో నిజామాబాద్–హైదరాబాద్ మార్గంలో రైళ్లు నిలిచాయి. జాతీయ రహదారి 44పై భిక్కనూరు టోల్‌గేట్ వద్ద ఎడ్లకట్ట వాగు ప్రవాహం చేరడంతో పాక్షికంగా రోడ్డు దెబ్బతింది. భిక్కనూరు వద్ద రహదారిపై 20 కి.మీ.కు పైగా వాహనాలు గంటల తరబడి నిలిచాయి. అధికారులు వారికి ఆహారంతోపాటు– తాగునీరు సమకూర్చారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి వద్ద నిజామాబాద్ వెళ్లే మార్గంలో గురువారం జాతీయ రహదారి కుంగిపోయింది. టేక్రియాల్ వద్ద పెద్దచెరువు ప్రవాహంతో ఒకవైపు మొత్తం జాతీయ రహదారి కుంగింది. జిల్లావ్యాప్తంగా 130 రోడ్లు ధ్వంసమయ్యాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హోన్నాజీపేట, వాడి గ్రామాల్లో చెరువు కట్టలు తెగడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ ప్రజలను వరద నీరు చుట్టు–ముట్టింది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఉన్న ఆశ్రమంలోకి నీరు చేరడంతో సాధువుల్ని, పశువుల్ని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com